


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




డీజీపీని, ఇంటిలిజెన్స్ చీఫ్‌ను తక్షణం మార్చేయాలి

- వర్ల రామయ్య

11

జగన్ మెప్పు కోసం వేషాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- కంభంపాటి

11

టీడీపీలోకి హీరో నిఖిల్ 10

# రాయలసీమను కోనసీమ చేస్తా!



- సీమలో కియా ఫ్యాక్టరీ నా గుర్తు... పారిపోయిన జాకీ జగన్ గుర్తు
- నేను తొమ్మిది డీఎస్సీలిచ్చా.. జగన్ ఒక్కటీ ఇవ్వలేదు
- మద్యం, ఇసుక డబ్బుతో జగన్ ప్యాలెస్ నుంచి కంటెయినర్లు
- నా వయసు గురించి మాట్లాడే జగన్ చల్లటిపూటే సభలు పెడుతున్నాడు
- కర్నూలు రాజధానిగా మారిందా?.. జగన్ అబద్ధాల పుట్ట
- సంపద సృష్టించి ఆదాయం పెంచుతా.. పేదలకు పంచుతా
- మార్పుకోసం యువత పోరాడాలి.. ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది
- ఎన్డీఏలో రెండుసార్లు ఉన్నాం.. మైనారిటీలకు ఎటువంటి హానీ జరగలేదు
- బనగానపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

2

## జగన్ పెత్తందారీ వికృత క్రీడ!

4

### జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి

వింజమూరు సభలో మండిపడ్డ చంద్రబాబు

- వివరాలు 5 పేజీలో..

73

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



పచ్చి అబద్ధాల ప్రచారానికి పరుగులు తీస్తున్నాడు వైసీపీ నేత జగన్. నంద్యాల సభలో జగన్ మాట్లాడుతూ -77 ఏళ్ల స్వతంత్ర దేశంలో ఎవ్వరూ చేయని మార్పులు చేపట్టామన్నాడు. సామాజిక న్యాయంతో సువర్ణాధ్యాయాన్ని లిఖించామని గొప్పలు చెప్పుకున్నాడు.

సామాజిక న్యాయంలో
నిన్నుమించు వారెవరు!?
తెగిపడిన దళిత తలలు
లెక్కించే దిక్కెవరు..!!

అధికారం కోసమేగ
ఓదార్పు.. క్రైమోద్దు
అది కాస్తా అందినాక..
ప్రజల బతుకు నిట్టూర్పు!!

అబద్ధాల అభివృద్ధిని
ఎన్నాళ్లని పంచుతావు
రాష్ట్రంలో దరిద్రాన్ని
ఇంకెతగ పెంచుతావు..!!

వాల్లేల్లే జలగన్నా
దుకాణాన్ని సర్దిపెట్టు!
గద్దెమీంచి దింపేందుకు
రాష్ట్రజనం 'ఓటు'పెట్టు!!

-మహాదేవ

## టీడీపీ తుది జాబితా విడుదల

- భీమిలి నుంచి గంటా, చీపురుపల్లికి కళా
- గుంతకల్లు నుంచి గుమ్మనూరు
- ఒంగోలు లోక్‌సభకు మాగుంట శ్రీనివాసులురెడ్డి

9

## జగన్‌రెడ్డి హామీలు - ముఖ్యమంత్రి మోసాలు

అనంతపురం జిల్లాకు అన్నింటా మోసం

- వివరాలు 10 పేజీలో..

## తెలుగుదేశం @43 జిందాబాద్

- వివరాలు 5 పేజీలో..

# దుర్మార్గాన్ని దునుమాడదాం



- బాబు గెలుపుతోనే మత్స్యరంగం క్షేమం
- ప్రజా ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం
- వైసీపీని ఓడించడమే మనందరి లక్ష్యం
- మహిళల కోసం చంద్రబాబు వరాలు
- గంగపుత్రులతో మాటామంతీలో భువనమ్మ

7

# రాయలసీమను కోనసీమ చేస్తా!



- సీమలో కియా ఫ్యాక్టరీ నా గుర్తు... పారిపోయిన జాకీ జగన్ గుర్తు
- నేను తొమ్మిది డీఎస్సీలిచ్చా.. జగన్ ఒక్కటీ ఇవ్వలేదు
- మద్యం, ఇసుక డబ్బుతో జగన్ ప్యాలెస్ నుంచి కంటెయినర్లు
- నా వయసు గురించి మాట్లాడే జగన్ చల్లటిపూటే సభలు పెడుతున్నాడు
- కర్నూలు రాజధానిగా మారిందా?.. జగన్ అబద్ధాల పుట్ట
- సంపద సృష్టించి ఆదాయం పెంచుతా.. పేదలకు పంచుతా
- మార్పుకోసం యువత పోరాడాలి.. ఉద్యోగాలిచ్చే బాధ్యత నాది
- ఎన్డీఏలో రెండుసార్లు ఉన్నాం.. మైనారిటీలకు ఎటువంటి హానీ జరగలేదు
- బనగానపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన

[illegible]

## పవిత్రమైన రోజు

[illegible]

## పేదలకు పెన్షన్ ప్రారంభించింది టీడీపీ

[illegible]

## రాజధాని లేకుండా చేశారు

[illegible]

## ఇచ్చేది పది, దోచేది వంద

[illegible]

## తాగునీరు కూడా లేదు

[illegible]

## చరిత్రహీనుడు జగన్‌రెడ్డి

[illegible]

## మనది విజన్, జగన్ ది పాయిజన్

[illegible]

## నేనూ రాయలసీమ బిడ్డనే

[illegible]

## జగన్‌రెడ్డి రాయలసీమ ద్రోహి

[illegible]

## అందరికీ న్యాయం చేసే బాధ్యత నాది

[illegible]

## టీడీపీతోనే మహిళలకు న్యాయం

[illegible]

## సైకో పోవాలి- రాష్ట్రం నిలబడాలి

[illegible]

## బనగానపల్లెకు పట్టిన శని కాటసాని రామిరెడ్డి

[illegible]

చైతన్యరథం

## తెలుగు ప్రజల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

*- పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు శుభాకాంక్షలు*



అమరావతి (చైతన్యరథం): రాజకీయాలంటే సేవ చేయడమనే ఒరవడిని తీసుకొచ్చిన దివంగత ఎన్టీఆర్ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలనను నేర్పారని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు శుక్రవారం ఎక్స్ వేదికగా పార్టీ నేతలు, కార్యకర్తలు,అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు! కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా.. 1982లో ఇదే రోజున తెలుగుదేశంపార్టీని ప్రకటించారు ఎన్టీఆర్. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు. బడుగు, బలహీనవర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ..ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉంది తెలుగుదేశం. ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుంది తెలుగుదేశం. మరోసారి మీ అందరికీ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

### గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

గుడ్ ఫ్రైడే సందర్భంగా కూడా శుభాకాంక్షలు తెలియజేస్తూ చంద్రబాబు మరో ట్వీట్ చేశారు. "పాలకుల అక్రమాల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నందుకు నాడువారంతా కుట్ర చేసి క్రీస్తుకు శిలువ శిక్ష వేయించారు. అటువంటి దుర్మార్గులను కూడా క్షమించిన కరుణామయుడు క్రీస్తు. అందుకే ఆయన యుగకర్త అయ్యాడు. సాటి మనిషిని ప్రేమించడం.. బలహీనులకు అండగా నిలవడం కన్నా ఉత్తమమైన ధర్మం లేదన్న క్రీస్తు సందేశాన్ని ఈ గుడ్ ఫ్రైడే సందర్భంగా మననం చేసుకుందామని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక టీడీపీ: లోకేష్



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిందన్నారు. అణగారినవర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా. సమాజమే మా దేవాలయం-ప్రజలే మా దేవుళ్లు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహరహం శ్రమిస్తోన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అని లోకేష్ ట్వీట్ చేశారు.

### క్రీస్తు త్యాగమే గుడ్‌ఫ్రైడే

గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవసోదరులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడైన ఏసుక్రీస్తు త్యాగమే గుడ్‌ఫ్రైడే అన్నారు. తన జీవితాన్ని ప్రపంచానికి గొప్ప సందేశంగా అందించారు జీసస్. ప్రభువు చూపిన ప్రేమ, కరుణ, క్షమ, త్యాగ మార్గాన్ని అనుసరిద్దామని ఎక్స్‌లో లోకేష్ పేర్కొన్నారు.



## కదిరిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న చంద్రబాబు

కదిరి(చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో శుక్రవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి నాయకులలకు, కార్యకర్తలకు తినిపించారు. అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.







## సామాజిక-సంక్షేమ విప్లవం టీడీపీతోనే సాధ్యం: అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక-సంక్షేమ విప్లవం మొదలైందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ ఆవిర్భవించి నేటికి 42 ఏళ్ల గడిచాయి.. తెలుగుప్రజలకు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. తెలుగువారు ఎక్కడ ఉన్నా నెం.1గా ఉండాలనేది తెలుగుదేశం ఆశయమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. అణగారిన వర్గాల్లో చైతన్యం కల్పించి సంక్షేమ రాజ్యానికి నాడు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి, ఆశ్రిత పక్షపాతం, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లని నినదించిన ఏకైక పార్టీ తెలుగుదేశం. కిలో రూ.2కే బియ్యం, మాండలిక వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు, స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబునాయుడు రాష్ట్రానికి దిశా, నిర్దేశం చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేడు విధ్వంస పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయింది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో



నిలపడం కోసం చంద్రబాబునాయుడును తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు ప్రతినబూనాలని ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

## చంద్రబాబు నివాసంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*- కేక్ కట్ చేసిన భువనేశ్వరి*

అమరావతి (చైతన్యరథం): ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెలుగుదేశంపార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజం గెలవాలి టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కుమార్తె, పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. భువనేశ్వరి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ అనురాధ, తెలుగుయువత రాష్ట్ర నాయకులు రవినాయుడు, జస్వంత్, నారా ప్రశాంత్, తదితరులు భువనమ్మకు కేక్ తినిపించారు.







చైతన్యరథం

# జగన్ పెత్తందారీ వికృత క్రీడ!



- ముఖ్యమంత్రి దోపిడీ మానసికతను ఎండగట్టిన చంద్రబాబు
- ఫ్యాను రెక్కలు ముక్కలు చేయడానికి ప్రజలు సిద్ధం
- మహిళలను కించపర్చటానికీ వెనుకాడని వైసీపీ మూకలు
- అధికారంలోకి వచ్చాక అందరినీ ఆదుకుంటాం
- యానాదుల మేలుకు ప్రత్యేక చర్యలు చేపడతాం
- మత్స్యకారులకు మెరుగైన పథకాలు అందిస్తాం, 217 జీవోను రద్దు చేస్తాం
- ప్రజల ఆదాయం పాతాళంలోకి.. జగన్ ఆదాయం ఆకాశంలోకి..
- కావలిలో ప్రజాస్పందన.. రాష్ట్రవ్యాప్తంగా తుఫానుగా మారుతుందన్న చంద్రబాబు

కావలి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పెత్తందారీ మనస్తత్వానికి రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలతో పాటు ప్రజలందరూ బాధితులుగా మారారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నా ఎవరూ నోరెత్తలేని పరిస్థితి ఉందన్నారు. సహజ వనరులను అడ్డగోలుగా దోచుకోవటం, అదేమిటని ప్రశ్నించినవారిపై దాడులు, తప్పుడు కేసులు, హత్యలు జగన్‌రెడ్డి పాలనలో సర్వ సాధారణమయ్యాయన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో శుక్రవారం జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దోపిడీ మానసికతను తీవ్రస్థాయిలో ఎండగట్టారు. తమ దోపిడీలు, హత్యా రాజకీయాలను ప్రశ్నిస్తే సొంత చెల్లెళ్లతో సహా మహిళలని కూడా చూడకుండా దాడులు చేసి, దారుణంగా అవమానించే వికృత మనస్తత్వం ఉన్న పాలకుడు జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు.

## వైసీపీకి డిపాజిట్లు గల్లంతే

కావలి సభకు భారీగా హాజరైన జనాన్ని చూసి చంద్రబాబు కూడా స్పందించారు. నెల్లూరులో పక్కనే సముద్రాన్ని మరిపించే జనసముద్రం ఇక్కడే ఉంది. కావాలి సభ దద్దరిల్లింది. ఇది చూసిన సైకో జగన్‌కి నిద్రరాదు. టీవీలు పగలగొడతాడు. చేసిన పాపాలు ఊరికే పోవు. వైసీపీని చిత్తు చిత్తు ఓడించేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారు. వైసీపీకి డిపాజిట్లు గల్లంతయ్యే పరిస్థితి వస్తుంది. మన సభలకు యువత భారీగా తరలివస్తున్నారు. మాపిల్లలకు భవిష్యత్ గ్యారెంటీ ఇవ్వమని ప్రజలు కోరుకుంటున్నారు. తప్పకుండా ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## అసలైన పెత్తందారు జగనే

గత 5 ఏళ్లుగా ప్రజలు ఎన్నో కష్టాలకు గురవుతున్నారు. అందుకే ప్రజాగళంతో ప్రజలను చైతన్య వంతుగా తీర్చిదిద్దేందుకు వచ్చాను. మీకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వచ్చాను. జగన్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. రైతులకు సబ్సిడీలు, గిట్టుబాటు ధరలు, నీళ్లురాని పరిస్థితి. మహిళలకు రక్షణ లేదు. నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 గుంజుతూ జలగలా మీ రక్తాన్ని తాగేస్తున్నాడు. అందుకు ఎంచుకున్న మార్గం బాదుడే బాదుడు.

నిత్యావసరాల ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేశారు. చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. ప్రజల ఖర్చులు పెరిగాయి. మీ జీవన ప్రమాణాలు పడిపోయాయి. ప్రజల్లో ఆవేదన, బాధ ఉంది. చిరువ్యాపారులకు బేరాలు లేవు. కూలి పనులు చేసుకునే వారికి 5 ఏళ్లుగా ఉపాధి లేదు. పోలీసులు సహా ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా రావటం లేదు. ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ డ్రా చేసే అవకాశం కూడా లేకుండా చేశారు. బాదుడే బాదుడేతో అన్ని వ్యవస్థలను నాశనం చేశారు. అభివృద్ధి ఆగిపోయింది, ఆదాయం తగ్గిపోయింది, ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు తరలిపోయాయి. 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచాడు, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదవాడి పొట్ట కొట్టిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి నిజమైన పెత్తందారుడని చంద్రబాబు అన్నారు.

## ఇలాంటి సీఎంను చూడలేదు

ఇచ్ఛాపురం నుంచి మంత్రాలయం వరకు జనమంతా జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు సిద్ధమయ్యారు. ప్రజాగ్రహ తుఫాను తాకిడికి ఫ్యాన్ గిలగిల కొట్టుకుంటోంది. ఫ్యాన్ డస్ట్‌బిన్‌లో ఉండాలి. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని ఎప్పుడూ ఊహించలేదు. రాష్ట్రం ఇలా అయిపోతోందని బాధ కలుగుతుంది. జగన్ ముందు ఎవ్వరూ మాట్లాడకూడదు.ఎవరు ఎదురుతిరిగినా సర్వనాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రజల నుంచి ఉద్యోగ సంఘాల వరకు అందిరినీ అణగతొక్కారు. జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్యం, చట్టం, రాజ్యాంగంపై గౌరవం లేదు. ప్రజలపై విశ్వాసం లేదు. దోచుకున్న డబ్బులతో అక్రమ కట్టడాలు, ప్యాలెస్‌లు కట్టుకోవడం మాత్రమే తెలుసు. పేటీఎం బ్యాచ్‌ని పెట్టుకొని తప్పుడు ప్రచారాలు మాత్రమే చెయ్యడం తెలుసు. అరాచకాలకు వ్యతిరేకంగా రోడ్డు మీదకు వచ్చినవారిపై పోలీసులతో అక్రమ కేసులు బనాయించారు. జైల్లో పెట్టి కొట్టి, హింసించి, చంపేందుకు కూడా కొంత మంది పోలీసులు వెనుకాడలేదు.రాష్ట్రంలో లక్షలాది మందిపై అక్రమ కేసులు బనాయిస్తే తట్టుకోలేక ఇళ్లల్లోనే బాధపడ్డారు. ఆస్తులు కబ్జా చేస్తే మాట్లాడలేని పరిస్థితి. ఆఖరికి కృష్ణపట్నం పోర్టును నిర్వీర్యం చేశారు. స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితి లేదు. వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కడప, ఒంటిమిట్టలో బీసీ వర్గానికి చెందిన సుబ్బారావు ఆస్తిని వేరే వాళ్లు రాయించుకుంటే ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఎమ్మెల్యే చేపల చెరువు దోచుకుంటే ఇదే ప్రాంతంలో కరుణాకర్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాన్ని టీడీపీ నేతలు బీదా రవిచంద్ర, నారా లోకేష్ ఆదుకొని ఆ అప్పు కట్టారు. మాస్క్ అడిగినందుకు సుధాకర్ అనే డాక్టర్‌ను వేధించి పిచ్చి వాడిగా చేసి చంపేశారు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు ఎస్సీ వర్గానికి చెందిన తన కార్ డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశాడు. బాబాయ్ ది గొడ్డలి వేటా? సహజ మరణమా? చంపిన తనికి ఎంపీ సీటు ఇచ్చి, ఊరేగించే పరిస్థితికి వచ్చారు.

## ఎస్సీల పథకాలు తీసేసిన జగన్

ఎస్సీలకు 27పథకాలు ఇచ్చిన వాళ్లు పెత్తందారులా..వాటిని రద్దువేసిన వాళ్లు పెత్తందారులా? గిరిజన కాలనీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాలు, కరెంట్, వంటగ్యాస్ ఇచ్చిన వాళ్లు పెత్తందారులా.. ఐదేళ్లుగా ఒక్క రూపాయి ఖర్చు పెట్టని వాడు పెత్తందారుడా? ఎస్సీ,ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ టీడీపీ. బదిలీల పేరుతో బడుగువర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను మార్చేసి, సొంత వర్గానికి చెందిన వారిని పాతస్థానా ల్లోనే ఉంచిన జగన్మోహన్‌రెడ్డే అసలైన పెత్తందారుడు. పేదల పిల్లలకుబెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో సీట్లు ఇచ్చాం. వారి భవిష్యత్ కోసం కృషిచేస్తే కాని నేడు జగన్ రెడ్డి ఆ స్కీమ్‌ని తీసేశారు. పేద పిల్లలందరికి ఫీజు రీయిం బర్స్‌మెంట్ ఇచ్చాం. పేద పిల్లలకు ఫీజు రీయింబర్స్ మెంట్ తీసేసిన జగన్‌రెడ్డే అసలైన పెత్తందారుడని చంద్రబాబు దుయ్యబట్టారు.

మా నాన్నను చంపిన వాళ్లపై కేసు పెట్టండి, వాళ్లెవరో బయటపెట్టండి.. ఆయన ఆత్మకు శాంతికి కలిగించమని చెల్లెళ్లు కోరితే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఇవ్వన్నీ చూస్తే సామన్య ప్రజలకు భవిష్యత్‌కు రక్షణ ఉందా..ఆస్తులకు రక్షణ ఉందా అనిపిస్తుంది. పల్నాడులో చంద్రయ్య, ప్రొద్దుటూరులో నందనం సుబ్బయ్య, రాజాంలో కృష్ణమాస్టర్, గిద్దలూరులో మునయ్య, పుటపర్తిలో అమర్‌నాథ్‌రెడ్డి, రేపల్లెలో అక్కని అవమానించవద్దని అడిగిన పాపానికి బీసీ బాలుడు అమర్నాథ్‌ను పెట్రోల్ పోసి తగలపెట్టారు. జగన్‌ను చిత్తు చిత్తుగా ఓడిస్తేనే మనందరం బాగుపడతామని చంద్రబాబు చెప్పారు.

## గద్దె దించేందుకు సిద్ధం

పేదల ఆస్తులు తరిగిపోయాయి, అప్పులు పెరిగిపోయాయి. కాని జగన్‌రెడ్డి ఆస్తులు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. దేశంలోనే ధనిక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. పేదలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం, అప్పులు ఎక్కువగా ఉన్న ప్రజలు ఏపీలోనే ఉన్నారు. దేశంలోనే రైతుల తలసరి అప్పుల్లో నెంబర్‌వన్ స్థానంలో ఉన్నాం. యువత ఆత్మహత్యల్లో నెంబర్ వన్‌లో ఉన్నాం. కాని విలాసవంతమైన ఇళ్లు కట్టుకున్న జగన్‌రెడ్డి నిజమైన పెత్తందారుడు. జగన్ కుర్చీ కూల దొయ్యడానికి ప్రజలు సిద్ధం. జగన్ అహంకారం కూలి పోతుంది, తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కొట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎన్నికలు నామమాత్రమే

ఎంపీగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ప్రజలకు సేవ చేయాలని రాజకీయాల్లోకి వచ్చారు. అలాంటి నిస్వార్థపరుడు పార్టీలోకి వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మాం. నెల్లూరు ఎంపీ మనదే. ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికే గెలిచారు. ఎన్నికలు నామమాత్రమే. ఆయన మీద పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆయనే ఏ2. విజయసాయి. అవినీతి పరుడు, పనికి మాలిన వ్యక్తి, దళారి వ్యవస్థకు దత్తపుత్రుడు. క్వార్టర్ ఇచ్చి భోజనం పెడతామని అడుక్కుంటున్నా జనం వెళ్లిపోయారు. సిద్ధాంత పరంగా వస్తేనే సభల్లో ఉంటారు.. అద్దెకు వస్తే నిలబడకుండా వెళ్లిపోతారు. దోపిడీ కోసం వచ్చిన వారిని కాదు... ప్రజాసేవ కోసం వచ్చిన వారిని ఆశీర్వదించండి. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భార్య ప్రశాంతి కోవూరు పోటీ చేస్తున్నారు.అలాంటి ఆడబిడ్డపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేశారు. మహిళలను అవమానించడం వైసీపీ డీఎన్ ఏలోనే ఉంది. ఉన్మాదుల్లా, అరాచక శక్తుల్లా వైసీపీ నేతలు తయారయ్యారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## ఇక్కడ తంతే చెన్నైలో పడతాడు

నెల్లూరు జిల్లాలో బుల్లెట్ దించుతానన్న వ్యక్తి ఇప్పుడు నర్సరావుపేటలో పడ్డాడు. అక్కడ ఓటర్లు తంతే మళ్లీ చెన్నైలో పడతాడు. మంచి చెడులకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు. అన్ని వర్గాలను ఆదుకుంటాం, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటా, పేదవాళ్లకు తోడుగా ఉంటాం. ఆదాయం పెంచి మెరుగైన జీవన ప్రమాణాలను తెచ్చేందుకు కృషిచేస్తాం. యానాదుల కోసం నేను ప్రత్యేకంగా ఐటీడీ పెట్టాను. యానాదుల కోసం కొత్తగా ప్రత్యేక కార్యక్రమాలు తెస్తాను. మీ పిల్లలను చదివిస్తాను. ప్రపంచంలోని అన్ని కంపెనీలను అనుసంధానం చేసి మీ ప్రాంతం నుంచే పని చేసే విధంగా చేస్తాను.

## అవినీతి ఎమ్మెల్యే

కావలి ఎమ్మెల్యే కాలకేయుడు. అవినీతిపరుడు. ఇలాంటి ఎమ్మెల్యేని ఎప్పుడూ చూడలేదు. వింతజీవి, విచిత్రమైన మనిషి. అతనిని ఢీకొట్టడానికి కావ్యా కృష్ణారెడ్డిని పెట్టాం. ఇక్కడి సుబ్బానాయుడు భవిష్యత్ నేను చూసుకుంటాను. ఈసీటు గెలుస్తున్నాం, గెలిచాం. కావాలి ఎమ్మెల్యే ఒక నాయకుడిగా కాదు మనిషిగా ఉండటానికి కూడా అర్హుడు కాదు.దళితుడైన కరుణాకర్ అనే వ్యక్తి చేపల చెరువును లాక్కున్నారు. కప్పరాల తిప్పలో బీసీ గురుకులం కింద ఉన్న 4 ఎకరాల భూమిని కబ్జా చేశారు. సెంటు పట్టా భూమిలో రూ.100 కోట్లు కొట్టేశారు. కావలి రూరల్‌లో విచ్చల విడిగా గ్రానైట్ దోచుకున్నారు. ప్రతి దానిలో కమీషన్లు కావాలంటూ గద్దల్లా మారి పీక్కుతుంటున్నారు. మీ అరాచకాలను చిత్రగుప్తుడి మాదిరి లెక్కలు రాశాను. ఈసారి మాత్రం వడ్డీతో సహా చెల్లిస్తాను. యానాదిశెట్టి తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవచేశారు.వారికుటుంబానికి అండగా ఉంటాను.

గతంలో మత్స్య కారులకు ఇచ్చిన పథకాల కంటే మెరుగైన పథకాలు అందిస్తాం. మత్స్యకారులకు శాపంగా మారిన 217 జీవోను రద్దుచేస్తాం. గతంలో ఇచ్చిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.అక్వా పరిశ్రమలకు చేయూతనిస్తాం. రూ.1.50 విద్యుత్ సరఫరా చేస్తాం. ఉప్పు నిల్వ చేయడానికి షెడ్లు నిల్వ చేస్తాం. ఇంటింటికి నీళు ఇచ్చే పథకానికి ఏర్పాటుచేసిన పైలాన్ పగులకొట్టారు. వారిపై కేసులు పెడతాం. నార్త్ ఆములూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఈ ప్రభుత్వం రద్దు చేసింది. మేము దానిని పూర్తి చేస్తాం. పైడేరు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం రద్దు చేశారు. మేము పూర్తిచేస్తాం. దగదర్తి విమానాశ్రయాన్ని పూర్తిచేస్తాను. మాకు ఓటు వేస్తే కంపెనీలు వస్తాయి, మీ పొలాలకు నీళ్లు వస్తాయి, రోడ్లు వస్తాయి, ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇస్తాం, మహిళలకు రక్షణ ఇస్తాం, కరెంట్ ఛార్జీలు పెంచకుండా నియంత్రిస్తాం. కావలి నియోజకవర్గంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. దోపిడీల జగన్ రెడ్డిని ఇంటికి పంపాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## నిన్నటి వరకు పరదాలు.. నేడు బుల్లెట్‌ప్రూఫ్ బస్సు

మొన్నటి వరకు పరదాలు కట్టుకొని తిరిగే జగన్ నేడు బుల్లెట్‌ప్రూఫ్ బస్సులో వస్తున్నాడు. నేను పేదల మనిషిని.. మిగిలిన వారందరూ పెత్తందారులు అని జగన్ అంటున్నాడు. పేదల కోసం రూ.5 భోజనం పెట్టిన వారు పెత్తం దారులా.. అన్న క్యాంటీన్ ను అధికార అహంకారంతో రద్దు చేసిన వాళ్లు పెత్తందారులా? పేదలు విదేశాల్లో చదువుకునేందుకు విదేశీ విద్యోన్నతి పథకం అమలు చేసిన వాళ్లు పెత్తందారులా.. కక్షపూరితంగా దానిని రద్దు చేసిన వాళ్లు పెత్తందారులా? ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో 12 లక్షల టిడ్కో ఇళ్లు ప్రారంభిస్తే 5 ఏళ్లుగా వాటిని పేదలకు ఇవ్వకుండా రంగులు మాత్రం వేసుకున్నాడు.పేదలకు ఇళ్ల ఇవ్వకుండా,వాళ్ల ను అప్పులపాలు చేసిన వ్యక్తి నిజమైన పెత్తం దారుడు. మా హయాంలో ప్రతి ఇంటికి రూ.3 లక్షలు ఇచ్చాం, కానీ జగన్ పేదల ఇళ్లకు రాష్ట్రం నిధులు ఇవ్వకుండా కేంద్ర నిధులు మాత్రమే ఇచ్చాడు. ఆయన మాత్రం రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. పేదలకు హామీఇస్తున్నా. ఇప్పుడు ఉన్న కాలనీలు అలా నే ఉంటాయి,ఏమీ రద్దుచేయం.అక్కడే మీరు ఇళ్లు కట్టు కునేందుకు మరిన్ని ఎక్కువ డబ్బులు ఇచ్చి ఆదుకుంటా నని హామీ ఇస్తున్నాను. నేను జగన్ మాదిరి కాదు. ఏదైతే అసంపూర్తిగా వదిలి పెట్టారో, అరకొరగా ఇచ్చా రో అదిచాలదు. అన్ని విధాలుగా ఆదుకునేందుకు నిధు లు ఇస్తాం, ఇళ్ల కోసం చేసిన అప్పుల నుంచి బయటకు పడేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి

## వింజమూరు సభలో మండిపడ్డ చంద్రబాబు



- హత్యలు చేయించి నిస్సిగ్గుగా అబద్ధాలు
- సునీతకు న్యాయం చేయకపోగా వేధిస్తావా?
- మద్యంపై మాటతప్పిన జగన్‌కు ఓటడిగే హక్కుందా?
- ఓటు వేసేటప్పుడు జగన్ బాదుడు జనానికి గుర్తుండాలి
- బహిరంగ సభలో పలువురు వైసీపీ నేతల చేరిక

వింజమూరు/ఉదయగిరి (చైతన్యరథం): తడిగుడ్డతో గొంతుకోసే ప్రభుత్వమేదో.. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వమేదో ప్రజలు ఆలోచించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. హత్యలు చేయించి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పే సీఎం ఉండటం రాష్ట్రం ప్రజలు దౌర్భాగ్యమన్నారు. ఒక దోపిడీదారుడు, విధ్వంసకారుడు, అహంభావి రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే కాపాడుకునేందుకు అందరూ ఒకటికావాలని పిలుపు ఇచ్చారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో శుక్రవారం రాత్రి జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడుతూ జగన్ ఐదేళ్లు పాలించి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లాడన్నారు. అసమర్థ, అరాచక పాలనలో అందరి బతుకులు అంధకారం అయ్యాయన్నారు.

వింజమూరు సభ దద్దరిల్లిందన్నారు. ఉదయగిరిలో సైకిల్ దూసుకుపోతోంది. ఎవరన్నా అడ్డం వస్తే తొక్కుకుంటూ వెళ్లిపోండి. ప్రజల్ని చైతన్యం చేయడం కోసం మీ అందరిలో ఉండే ఆవేదన, బాధ అర్థం చేసుకుని కార్యోన్ముఖులను చేయడం కోసమే నేనువచ్చాను. వచ్చే ఎన్నికలు రాష్ట్ర దశ..దిశను మార్చబోతున్నాయి. ఫ్యాన్‌ను తుక్కు, తుక్కు చేసి పడేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

### ఇక 45 రోజులే..

బాదుడుకు గురైన ఆడబిడ్డల్లో తిరుగుబాటు కనిపిస్తోంది. తడిగుడ్డతో గొంతు కోసే ప్రభుత్వమేదో.. మీ కోసం ఆలోచించే ప్రభుత్వమేదో ఆలోచించాలి. ఐదేళ్ల జగన్ నరకానికి, సంక్షేమానికి ముగింపు పలికే రోజు మే 13. ఇక 45రోజులు మాత్రమేఉంది.టీడీపీ, జనసే, బీజేపీ ఆలోచన ఒక్కటే... వైసీపీ ఇంటికి పోవాలి... యువతకు ఉద్యోగాలు రావాలి. ఓటింగ్‌కు వెళ్లినప్పుడు పెరిగిన విద్యుత్ ఛార్జీలు గుర్తుకు రావాలి. ఈ ఐదేళ్లలో మీకు మంచి జరిగితే నేనేం మాట్లాడను..నష్టం జరిగితే చర్చించి జగన్‌ను ఇంటికి పంపడానికి కంకణం కట్టుకోవాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### ఓటడిగే హక్కుందా?

రూ.60 ఉన్న క్వార్టర్ ధర ఇప్పుడు రూ.200 అయింది. మిగతా రూ.140 ఎక్కడికిపోతోంది.? జగన్ జేబులోకి వెళ్తోంది. ఈ మద్యం తాగితే ఆరోగ్యం నాశనం అవుతుంది.. జేబులన్నీ గుల్లవుతాయి. నాసిరకం మద్యం అమ్ముతూ రేట్లు ఎందుకు పెంచారో చెప్పే ధైర్యం జగన్‌కు ఉందా? ఎన్నికల ముందు మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా అన్నాడు...చేయలేదు. మరి ఓటుఅడిగే హక్కు ఉందా? పైపెచ్చు మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చాడు. క్వార్టర్ బాటిల్ చూస్తే గుర్తుకువచ్చేది జగన్‌రెడ్డి దోపిడీ. 60 రూపాయలు ఉన్న క్వార్టర్ బాటిల్ రూ.200 అయింది. రూ.140 తాడేపల్లి కొంపకు పోతున్నాయి. జనం రక్తం తాగే జలగ జగన్‌రెడ్డి. ప్రజల ఆరోగ్యం పాడుచేశారు. రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారు. వింజమూరులో కూడా గంజాయి ఉంది.గంజాయిలేని ప్రాంతమే లేదు. విశాఖ పోర్టు ద్వారా డ్రగ్స్ దిగుమతి చేశారు... యువతను సర్వనాశనం చేయడానికి 25వేల కేజీల డ్రగ్స్ తెచ్చారు. మత్తుకు ఒకసారి అలవాటు పడితే ఆ తరువాత ఇక మన చేతుల్లో ఉండదు. ఈ మత్తులో యువత భవిష్యత్ నాశనం అవుతోంది. జగన్‌రెడ్డి ధనదాహమే దీనంతటికీ కారణమని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### సునీతకు జవాబు చెప్పాలి

వివేకా కూతురు సునీతారెడ్డికి జరిగిన అన్యాయం చూశారా? ఐదేళ్ల క్రితం వివేకాను గొడ్డలితో చంపి సానుభూతి తెచ్చుకుని గెలిచారు.. కోడికత్తి డ్రామాలాడాడు. నీ బతుకు భయంకరంగా ఉంటుంది జగన్... ఎల్లప్పుడూ జనాన్ని మోసం చేయలేవు. తండ్రి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతుంటే ఆమెపైనే కేసులు పెడుతున్నారు. చంపిన వ్యక్తే ఎవరు చంపించారో చెప్పాడు...హంతకుడిని పక్కన పెట్టుకుని ఓటేయాలని అడగటానికి మనసెలా ఒప్పిందని జగన్‌ను సునీత సూటిగా అడిగింది. దానికి జవాబు చెప్పకుండా జగన్ చెల్లెళ్లను నేను మ్యానేజ్ చేశానని తప్పించుకుంటున్నాడు. బాబాయిని ఎవరు చంపారో చెప్పి జగన్ ఓట్లు అడగాలి. వివేకాను ఎవరుచంపారో అందరికీ తెలుసు. హత్య చేయించిన వారిని అరెస్టు చేయడానికి సీబీఐ వస్తే అడ్డుకున్నారు. ఎదుటి వారిపై విమర్శలు చేసి బతకాలని చూస్తున్నారు.జగన్ కొత్తగా కలియుగం అంటూ ఏవేవో కబుర్లు చెబుతున్నాడు. గొడ్డలితో నరికిన వాడిని కాపాడి... బాధితులపై నేరం మోపుతున్నావు చూడు అదే కలియుగం. చెల్లికి న్యాయం చేయకపోగా వేధిస్తున్నావు చూడు అది కలియుగం. హత్య చేసిన వారిని అరెస్టు చేయడానికి వచ్చిన సీబీఐపై కేసు పెడితే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు చూడు అది కలియుగం. హత్యలు చేసి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పేవాళ్లు సీఎంగా ఉండటమే కలియుగం. ఆయనకు ఎవరూ లేరంట.. పేపరు, టీవీ లేవు అంట. ఒంటరి వాడంట..అందరూ కలిసి దాడి చేస్తున్నారంట. నువ్వు చేసిన పాపానికి, చేస్తున్న దాడికి అందరూ ఒకటయ్యారు జగన్. ఇంట్లో దొంగపడితే ఏం చేస్తాం.. అందరూ కలిసి కర్రతీసుకుని దొంగను తరుముతారు. ఇక్కడ కులం,మతం చూసుకుంటారా అని చంద్రబాబు ప్రశ్నించారు.

### అందరూ జగన్ బాధితులే

ఉదయగిరి నుండి బయటకు వెళ్లిన వారు బాగుపడ్డారు. ఇక్కడున్న వాళ్లు బాధపడుతున్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ బాధితులే. కార్మికులకు ఉపాధి కల్పించే చిన్న కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించక పోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్లు బకాయిలు పెట్టారు. సాక్షి పత్రికకు మాత్రం ప్రకటనలకు కోట్లలో డబ్బులు ఇస్తున్నారు. అప్పుల బాధతో 43మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. మీ జీవితాల్లో వెలుగులు నింపాలని టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయి. కేంద్రంలో ఉండే ప్రభుత్వంతో కలిసిపని వస్తే నిధులు వస్తాయి. పనులకు అనుమతులు వస్తాయి. ప్రజలకోసమే పొత్తు...వైసీపీని చిత్తు చేయడం కోసం నిండు మనసుతో దీవించాలి. రాష్ట్రం విడిపోయాక పోలవరం, అమరావతి కోసం పని చేస్తే వాటిని విధ్వంసం చేశాడు జగన్. జనం చిన్న పనికి కూడా పక్కరాష్ట్రాలకు వెళ్తున్నారు. పోలవరం పూర్తి చేస్తే గోదావరి నీళ్లతో నదుల అనుసంధానం జరిగి సీమకు, ఉదయగిరికి నీళ్లు వచ్చేవి... సస్యశ్యామలం అయ్యేది. అప్పులుచేసి బటన్ నొక్కుతున్నావ్.. ట్యాంకులో నీళ్లు ఉంటేనే వస్తాయి... లేకుండా కుళాయి తిప్పితే బురద వస్తుంది...కాసేపు ఆగితే అది కూడా రాదని చంద్రబాబు దుయ్యబట్టారు.

### ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తా

ఉదయగిరిలో ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించేందుకు కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తాం. కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం. తాగు,సాగు నీరు అందించేందుకు వెలుగొండ ప్రాజెక్టు, సోమశిల నార్త్ కెనాల్, పెద్దిరెడ్డి పల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం. పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణం, షాదీ మంజిల్ అభివృద్ధికి, ఉదయగిరి కోట అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం. వింజమూరులో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఏర్పాటుచేస్తాం.ఉదయగిరికి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇస్తాం. మాకు ఓటేస్తే పెట్టుబడులు వస్తాయి.. మీ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయి.. మీ పంటలకు గిట్టుబాటు ధర వస్తుంది... మీ పొలాలకు నీళ్లు వస్తాయి.. ఉపాధి దొరుకుతుంది..మీ గ్రామాలకు మంచి రోడ్లు వస్తాయి.. మహిళలకు భద్రత ఉంటుంది.. ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు వస్తాయి... ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

### గతం కంటే మిన్నగా..

తోలుకొచ్చిన జనంతో రోజుకో మీటింగ్ పెడుతున్నాడు జగన్... కానీ నేను నేరుగా మీ ముందుకే వస్తున్నా. కేంద్రంలో 400 పైగా ఎంపీ సీట్లు వస్తే రాష్ట్రంలో 160కి పైగా అసెంబ్లీ సీట్లు వస్తాయి. ఉదయగిరి ఎమ్మెల్యేగా సురేష్‌ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని గెలిపించాలి. నన్ను ఎన్ని విధాలా బూతులు తిట్టి ఇబ్బంది పెట్టినా మీకోసం పనిచేస్తున్నా. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అన్ని రాష్ట్రాలకంటే ముందు వరుసలో నిలబెడతాం. 14 ఏళ్లలో సీఎంగా ఉన్నప్పుడు ఎంత చేశానో...రాబోయే 5 ఏళ్లలో అంతకంటే మిన్నగా పని చేసి చూపిస్తానని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ సభ లో పలువురు వైసీపీ నేతలు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు.







ఉదయగిరి నియోజకవర్గం, వింజమూరు మండలానికి చెందిన ఆరుగురు ఎంపీటీసీలు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం రాత్రి పార్టీలో చేరారు. ఎంపీటీసీలు సుమలత, హైమావతి, ప్రసన్న, మౌనిక, భవాని, పురుషోత్తంతో పాటు మరికొందరు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ చంద్రబాబు నాయుడు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## తెలుగుదేశం @43 జిందాబాద్

42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ పడిలోకి అడుగు పెట్టిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, శ్రేణులు, అభిమానులు, ప్రజలు శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆలోచనలు, తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన అపూర్వ విజయం, అనంతర సుదీర్ఘ ప్రయాణం, తెదేపా ప్రభుత్వాలు చేపట్టిన పలు విప్లవాత్మక చర్యలు, పార్టీ తీసుకొచ్చిన సామాజిక, రాజకీయ మార్పులను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా బనగానపల్లి 'ప్రజాగళం' సభలో ఎన్టీఆర్‌కు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఘన నివాళులు అర్పించారు. పార్టీ ఏర్పాటుతో తెలుగు జాతి చరిత్రలో 'తెలుగు దేశానికి ముందు – తెలుగుదేశం పార్టీ తరువాత' అన్న రెండు యుగాలు అవతరించాయని ఆయన అన్నారు. పేదలందరికీ కూడు, గుడ్డ, ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో స్వర్గీయ ఎన్టీఆర్ ఒక స్వర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారని చంద్రబాబు గుర్తు చేశారు.

రాయలసీమ దుర్భిక్షాన్ని దూరం చేయటానికి సీమకు కృష్ణా జలాలు ఇవ్వాలన్న సంకల్పంతో స్వర్గీయ ఎన్టీఆర్ పలు సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించారని, ఆయన ఆశలకు అనుగుణంగా గత తెదేపా ప్రభుత్వం సీమ ప్రాజెక్టులపై భారీగా ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.

ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ భావాలతో దేశ రాజకీయాలలో తెదేపా క్రియాశీలక పాత్ర పోషించి, తెలుగు జాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిందని చంద్రబాబు చెప్పారు. యునైటెడ్ ఫ్రంట్, నేషనల్ ఫ్రంట్,ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వాల్లో భాగస్వామిగా రాష్ట్ర, దేశాభివృద్ధికి తెదేపా కృషి చేసిందని.. భారీ ఎత్తున జాతీయ రహదారుల నిర్మాణం, కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాల్లో, విద్యుత్ రంగ సంస్కరణలు ప్రవేశపెట్టటంలో తెదేపా కీలక పాత్ర వహించిందని చంద్రబాబు గుర్తు చేశారు.

సంపద సృష్టించి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచటం తమ సంకల్పమని.. ఈ దిశగా సంక్షేమం, అభివృద్ధిలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని చంద్రబాబు తెలిపారు.

చైతన్యరథం







బాబు చూపు -మమత

బాబు పిలుపు -సమత

బాబు గెలుపు -జనత

# బాబే.. మహా విజేత!!









చైతన్యరథం

# దుర్మార్గాన్ని దునుమాడదాం

- బాబు గెలుపుతోనే మత్స్యరంగం క్షేమం
- ప్రజా ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం
- వైసీపీని ఓడించడమే మనందరి లక్ష్యం
- మహిళల కోసం చంద్రబాబు వరాలు
- గంగపుత్రులతో మాటామంతీలో భువనమ్మ





మచిలీపట్నం (చైతన్య రథం): మత్స్యకారుల సంక్షేమం, మత్స్యరంగ వృద్ధికి పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తే.. వైసీపీ సర్కారు హయాంలో ఆ రంగాన్ని నిర్వీర్యం చేశారని భువనేశ్వరి విమర్శించారు. దుర్మార్గపు వైసీపీని వేటాడాలని, చంద్రబాబు కృషితోనే రాష్ట్రంలోని మత్స్యరంగానికి పూర్వ వైభవం రాగలదన్న విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం నియోజకవర్గం కోన గ్రామంలో పార్టీ శ్రేణులను భువనమ్మ కలిశారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల కుటుంబాలతో నిర్వహించిన మాటామంతీ కార్యక్రమానికి మాజీమంత్రి కొల్లురవీంద్ర అధ్యక్షత వహించగా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం పరిచయ బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో భువనమ్మ మాట్లాడుతూ -'చంద్రన్న మీద మీకున్న ప్రేమ, అభిమానం కళ్లారా చూశాను. నాయకుడిని అక్రమంగా అరెస్ట్ చేసిన కష్టసమయంలో ఓ కుటుంబంలా పార్టీ శ్రేణులు నాకు తోడుండటాన్ని జీవితంలో మర్చిపోలేను. ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా, కూతురిగా, మీలో ఒకరిగా వచ్చానేగానీ, రాజకీయాలు మాట్లాడటానికి కాదు. ఇక్కడున్నవాళ్లలో తమ కోసం, పిల్లలకోసం రేయింబవళ్లు కష్టపడే మహిళలే అధికం. కుటుంబం కడుపు నిండా తినడానికి రోజంతా పనిచేసే మహిళా శక్తితో మాట్లాడుతుండటం చాలా ఆనందంగా ఉంది. మచిలీపట్నం చాలా విషయాలకు ప్రసిద్ధి అయినా.. ఫిష్ పోర్టు టౌన్ అని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గుజరాత్ తరువాత ఆంధ్రకే 975కిలో మీటర్ల తీర ప్రాంతం ఉంది. దేశంలోనే చేపల ఉత్పత్తిలో ఆంధ్రది ప్రథమస్థానం. మత్స్యకారుల వృత్తి కష్టానికి చంద్రబాబు సహకారం తోడైంది కనుక-2014-19 మధ్య మత్స్య రంగంలో ఏటా 19.17లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాం. దురదృష్టవశాత్తూ వైసీపీ సర్కారు హయాంలో మత్స్యరంగం పూర్తిగా నిర్వీర్యమైంది. ఈ రంగంలో రాష్ట్రం పూర్వవైభవం సాధించాలంటే ప్రజా ప్రభుత్వం రావాలి. చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది' అన్నారు. చేప ఆరోగ్యానికి మంచిదంటూ, ఇందులో ఒమేగా 3, ప్రోటీన్, విటమిన్ డివంటి అనేక పోషకాలు లభిస్తాయని భువనమ్మ గుర్తుచేశారు. 'ప్రజలకష్టాన్ని గుర్తించి,అందుకు తగినఫలితం అందించే మద్దతు ప్రభుత్వం నుంచి ఉండాలి. కానీ, గత ఐదేళ్ళుగా రాష్ట్రంలో అటువంటి ప్రభుత్వం లేకపోవటం దురదృష్టం. టీడీపీ హయాంలో మత్స్య రంగంలో ఏటా 19.17లక్షల టన్నుల ఉత్పత్తి సాధిస్తే, వైసీపీ హయాంలో అది 6.44లక్షల టన్నులకు పడి పోయింది. అయినా ధైర్యం కోల్పోవద్దు. మత్స్యసంపద పెంచుకుని, మత్స్యకారుల సంక్షేమాన్ని ప్రజా ప్రభుత్వం గెలుపుతో సాధిద్దామని భువనమ్మ పిలుపు నిచ్చారు.

## టీడీపీ చేసిన అభివృద్ధి పనులు

2014లో చంద్రబాబు సీఎం అయ్యేనాటకి ఏపీలో చేపల ఉత్పత్తి 19.78 లక్షల టన్నులుంటే, 2018-19 నాటికే ఉత్పత్తిని 39.91లక్షల టన్నులకు పెంచగలిగారని భువనమ్మ వివరించారు. మత్స్య సంపద వృద్ధికి టీడీపీ ఏటా సగటున రూ.235 కోట్లు ఖర్చు చేస్తే, వైఎస్సార్‌సీపీ కేవలం రూ.59 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మత్స్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. కొత్తవలలు, ఐస్‌బాక్సులు కొన్నప్పుడు,బోట్ యాంత్రీకరణ చేయించినప్పుడు టీడీపీ ప్రభుత్వం70-90 శాతం సబ్సిడీ ఇచ్చిందని,మత్స్యకారులకోసం ఫైబర్‌బోటుపై రూ.2.5 లక్షల సబ్సిడీ కల్పిస్తూ.. 300ఫైబర్ బోట్లను అందించిందని గుర్తు చేశారు. మెకనైజ్డ్ మరియు మోటారుబోట్ల సరఫరాకు రూ.2 లక్షలు లేదా 75 శాతం సబ్సిడీ ఇచ్చారని, డీజిల్‌పై రూ.6.09 సబ్సిడీ ఇవ్వడం, మోటార్లకు ఉపయోగించే నూనెపై సేల్స్ ట్యాక్స్ తొలగించడంలాంటి చర్యలతో మత్స్యరంగ అభివృద్ధికి చంద్రబాబు ఇతోధిక సహకారం అందించారని గుర్తు చేశారు. 8 జిల్లాల్లోని 9 రిజర్వాయర్లలో 9 కేజ్ కల్చర్ యూనిట్లను ప్రవేశపెట్టి చేపల ఉత్పత్తిని టీడీపీ ప్రభుత్వం పెంచిందన్నారు.

'సముద్రంలో చేపల వేట ప్రమాదకరమైన వృత్తి. ఆ సమయంలో మరణం లేదా శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే మత్స్యకార కుటుంబాలు దెబ్బతినకుండా టీడీపీ ప్రభుత్వం చంద్రన్న బీమా కింద రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చారన్నారు. మత్స్యకారుల పింఛన్‌ను నెలకు రూ.1000నుండి రూ.2000కి పెంచారన్నారు. చేపల వేట నిషేధ కాలంలో ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.2000 నుండి రూ.4000 పెంచారని గుర్తుచేశారు. భీమవరంలో ఆక్వా యూనివర్సిటీ ఏర్పాటుకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని, అలాగే మత్స్యకారుల పిల్లల కోసం ప్రత్యేకంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 6 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించిందీ చంద్రబాబేనన్నారు.

## వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక...

వైసీపీ సర్కారు జీవో నంబర్ 217ను ప్రవేశపెట్టి వేలాది చెరువులు, రిజర్వాయర్లు, సాగునీటి కాల్వలను వేలం వేసి మత్స్యకారుల జీవనోపాధిని కొల్లగొట్టిందని భువమన్న ఆగ్రహం వ్యక్తంచేశారు. మచిలీపట్నం పోర్టును టీడీపీ ప్రభుత్వం ప్రారంభిస్తే, రివర్స్ టెండరింగ్‌తో నిర్మాణ ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం నత్తనడకన సాగిస్తోందన్నారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్‌తో 39 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని, కాని వైసీపీ సర్కారు ఆ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రద్దుచేసి -మత్స్యకార నేస్తం పేరిట కేవలం రూ.10,000 ఆర్థిక సాయతో చేతులు దులుపుకున్నాడని విమర్శించారు. ఈ సొమ్ముతో వలలు, అవసరమైన కొత్త యంత్రాలు కొనటం సాధ్యమా? అని ప్రశ్నించారు. వేట సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని జగన్ దగా చేశాడని గుర్తు చేశారు. జగన్ తన అసమర్థ పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాలను నిర్వీర్యం చేశాదని, ధరలు, ఛార్జీలు పెరగడంతో ఐదేళ్లుగా మహిళలు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసునని భువనమ్మ అన్నారు. వైసీపీ పాలనలో గంజాయి, ఇసుక మాఫియా, డ్రగ్స్, కల్తీమద్యం, హత్యలు, అత్యాచారాల్లో రాష్ట్రం అగ్రస్థానానికి చేరుకుని పరువు పోగొట్టుకుందన్నారు. వైసీపీ నేతలు తమ పబ్బం గడుపుకునేందుకు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుతో చెలగాటమాడారని తీవ్రస్వరంతో దుయ్యబట్టారు. రోజుకొక గ్యాంగ్‌రేప్, అత్యాచారం వార్తలు చూస్తుంటే గుండె కలిచివేస్తోందని, ఆడపిల్లలకి రక్షణ లేని రాష్ట్రంలో భయంభయంగా బతకాల్సిరావడం దురదృష్టమన్నారు.రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ మెరుగైన జీవితం గడిపే హక్కుంది. ఐదేళ్ళ పాలనలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం, కష్టనష్టాలు అనుభవించాం. ఈ పరిస్థితి మారుతుందనే ఆశ, నమ్మకం ఉంది. అరాచక పాలనకి ముగింపు పలికే అవకాశమొచ్చింది. మన జీవితాలను, మన రాష్ట్ర భవిష్యత్తుని మార్చగలిగే వారినే గెలిపించుకుందాం అని భువనమ్మ పిలుపునిచ్చారు.

మెరుగైన జీవితం గడిపేందుకు అర్హులమా? కాదా?.మన రాష్ట్రానికి అభివృద్ధి చెందే అర్హత ఉందా? లేదా?. మీకు అభివృద్ధి కావాలా? వద్దా?. మహిళలకి భద్రత కావాలా? వద్దా?. యువతకు ఉద్యోగాలు కావాలా? వద్దా?. మన రైతులు సంతోషంగా ఉండాలా? లేదా?. మన రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా మారాలా? వద్దా? అని ప్రశ్నలతో మత్స్యకారులను చైతన్యపరుస్తూనే.. మీ ఓటుతో అన్నీ సాధించుకోవచ్చని భువనమ్మ సూచించారు. చంద్ర బాబు ముఖ్యమంత్రి అయితే ఇవన్నీ అందుతాయంటూ, బాగా ఆలోచించి ఓటు వినియోగించాలని సూచిం చారు. చంద్రబాబు పార్టీ, కార్యకర్తలు, రాష్ట్ర ప్రజల గురించే ఆలోచిస్తారని, ఆయన చివరి నిమిషం వరకు ప్రజల కోసమే ఉంటారన్నారు. ఇలాంటి నాయకుడు మీకు మరో వ్యక్తి దొరకరు. ఆయన జైలులో ఉండగా ఆరోగ్యం దెబ్బతిన్నా 10రోజులు కూడా ఇంట్లో కూర్చోవడానికి ఒప్పుకోలేదని భువనమ్మ గుర్తు చేశారు.

### మహిళల కోసం చంద్రబాబు వరాలు

18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు ఆడబిడ్డ నిధికింద రూ.1,500 ఇచ్చి అండగా ఉంటారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతివిద్యార్థికి ఏడాదికి రూ.15,000 ఇస్తారు. ముగ్గురు పిల్లలుంటే రూ.45,000 ఇస్తారు. ప్రతి ఇంటికి దీపం పథకం కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తారు. ఇవి కేవలం మ్యానిఫెస్టో హామీలు కాదు, మహిళా సాధికారత పెంచే సాధనాలు.

మహిళలకి మేమిచ్చే గౌరవానికి ప్రతీకలు. ఈ రోజు మీ అందరికీ నేను ఒకటే చెప్పాల నుకుంటున్నాను. మన సమస్యలు దూరమవ్వటానికి ఇంకా 45 రోజులే ఉంది. మే 13న మీ కోసం, కుటుంబం కోసం, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఓటు వేయండి. "సైకిల్‌కు ఓటు వేద్దామని" ప్రతిజ్ఞ చేద్దాం. మీరు సిద్ధమేనా? అంటూ భువనమ్మ మాట తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీకి ఉన్న పెద్ద ఆస్తి కార్యకర్తలేనని, పార్టీని ముందుకు నడిపేది, భవిష్యత్తులో ముందుకు నడిపించేది లక్షలాది పార్టీ కార్యకర్తలే అన్నారు. పార్టీ కార్యకర్తలంతా రానున్న ఎన్నికల్లో సైకిల్‌పై స్పీడుగా ముందుకు దూసుకెళ్లాలని, అడ్డొచ్చిన వాడు ఎవరినైనా సరే గుద్దుకుంటూ ముందుకెళ్లి ఎన్నికల కురుక్షేత్రంలో పసుపుజెండాను ఎగరేయాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు.





చైతన్యరథం

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

## - కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ



మచిలీపట్నం, అవనిగడ్డ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి మూలస్తంభాలు కార్యకర్తలేని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అధికార వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన వేధింపులకు వెరవకుండా పార్టీని కాపాడుకోవటంలో కార్యకర్తల త్యాగాలు ఎనలేనివన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవటం తమ కర్తవ్యమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపానికి గురై, గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పి, కుటుంబానికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం పత్రాలు అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం భువనేశ్వరి కృష్ణా జిల్లా మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. మచిలీపట్నం నియోజకవర్గం, మచిలీపట్నం రూరల్ మండలం, కోన గ్రామంలో గత ఏడాది అక్టోబర్ 25న మృతి చెందిన పిట్టల బసవయ్య(48), మచిలీపట్నం పట్టణం, 23వ వార్డులో గత ఏడాది అక్టోబర్ 29న మృతిచెందిన మట్టా సోమయ్య(63), అవనిగడ్డ నియోజకవర్గం, ఘంటశాల మండలం, తాడేపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 9న మృతి చెందిన కొడాలి సుధాకరరావు (62) కుటుంబాలను భువనేశ్వరి. పరామర్శించారు.





# అరాచకాన్ని అణగదొక్కి తెదేపా రుణం తీర్చుకుందాం

**ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ**



మచిలీపట్నం (చైతన్య రథం): వైసీపీ ఏలుబడిలో రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న అరాచకాన్ని అణగదొక్కి చంద్రన్న పాలనను ఆవిష్కరించుకుందామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం సెగ్మెంట్ కోన గ్రామంలో 'గంగపుత్రులతో భువనమ్మ మాటామంతీ'కి అనూరాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ - గంజాయి, డ్రగ్స్, కల్తీమద్యం మత్తులో ఏపీని వైసీపీ ప్రభుత్వం ముంచి తేలుస్తోంది. వైసీపీ ప్రభుత్వం ఏపీ ప్రజల పట్ల రాజపీనుగు. ప్రజలకోసం పోరాడు తున్న నాయకులపై కేసులుపెట్టి వేధిస్తోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తి, పోలవరం, పట్టిసీమ, అమరా వతి రాజధానిని నిర్మించిన వ్యక్తి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లకుండా ఆపాలని కుట్రపూరితంగా అక్రమ కేసులో ఇరికించి జైల్లో పెట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో నారా భువనేశ్వరి ధైర్యంగా ఉండి కార్యకర్తలకు అండ గా నిలిచారు. కార్యకర్తల కుటుంబా లను నేరుగా కలిసి, వారి కష్టాల్లో పాలుపంచు కుంటున్న మనసున్న వ్యక్తి భువనమ్మ. అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్న రుణం ఎప్పటికీ తీర్చుకోలేం. వరద లు వచ్చిన సమయంలో ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్రానికి అండగా నిలుస్తున్న వ్యక్తి భువనమ్మ. కరోనా కష్టసమయంలో రాష్ట్ర ప్రజలకు ఆక్సిజన్‌ను సరఫరా చేసిన మహోన్నత వ్యక్తి. తాను చేస్తున్న సాయాన్ని ఏనాడూ భువనమ్మ బయటకు చెప్పుకోలేదు. కరోనా కష్టసమయంలో కూడా భర్తను, కుమారుడిని ధైర్యంగా బయటకు పంపి ప్రజలకు అండగా నిలబడేలా చేశారు. సొంత బాబాయ్‌నే చంపేసిన నాయకుల పాలనలో భర్త, కుమారుడు ప్రజాక్షేత్రంలో పోరాడుతున్నా భువనమ్మ ఎక్కడా అధైర్యపడలేదు. కుమారుడిని ఆశీర్వదించి యువగళం పాదయాత్ర చేసేందుకు ఒప్పుకున్నారు. కష్ట సమయంలో పార్టీకి, క్యాడర్‌కు రక్షణ కవచంలో నిలిచిన తల్లి భువనమ్మ రుణం తీర్చుకునే సమయమిదే. కూటమిని గెలిపించుకునేలా -పార్టీ కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దామని అనూరాధ పిలుపునిచ్చారు.

### చంద్రబాబుకు సాటిలేరు: జయరామ్

కార్యక్రమంలో పొగాకు జయరామ్ మాట్లాడుతూ -పేదోడి కష్టంనుంచి ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు 1982 మార్చి 29న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీని పెట్టిన 9నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని.. అన్న ఆశయాలను ఆత్మవిశ్వాసంతో ముందుకు తీసుకెళ్తున్న మహా నాయకుడు చంద్రబాబు అని ప్రశంసించారు. లక్షల కోట్లు వెచ్చించి పేదవారికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన చంద్రబాబుపై వైసీపీ సర్కారు అక్రమంగా కేసులు బనాయించి జైలు పాలు చేశారన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కోసం రోజుకు 18గంటలు కష్టపడేతత్వం మచ్చలేని చంద్రబాబుకి ఎవ్వరూ సాటిరారన్నారు.

### పేర్నిని ఓడించడమే లక్ష్యం: బండి

కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ -గంగపుత్రుల కుటుంబాలతో భువనమ్మ ముఖాముఖి కార్యక్రమానికి రావడం రాష్ట్ర మహిళలకు ధైర్యాన్నిచ్చే అంశమ న్నారు. మహిళలను అవమానిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించడం ప్రతి మహిళ బాధ్యతన్నారు. 73ఏళ్ల వయస్సు లోనూ చంద్రబాబు రోజుకు 18గంటలు కష్టపడుతున్నారని, యువతరానికి ఆయన ఆదర్శమన్నారు. రాష్ట్రాన్ని వైసీపీ అప్పుల్లో ముంచేసింది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అంధకారమైంది. అందుకే పవన్ కళ్యాణ్ ముందడుగు వేసి చంద్రబాబుతో చేయి కలిపారు. మచిలీపట్నంలో పేర్ని కుటుంబాన్ని ఓడించాలి. కొల్లు రవీంద్రను 30వేల మెజార్టీతో గెలిపించేందుకు అందరం సంఘటితం కావాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.

### భువనమ్మది అలుపెరగని పోరాటం: కొనకళ్ల

కార్యక్రమంలో మాజీఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ వైసీపీ దుష్టపాలనలో ఏనాడూ గడపదాటని ఆడబిడ్డలు కూడా రోడ్డు మీదకు రావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో నిజాన్ని గెలిపించడానికి భువనమ్మ కంకణం కట్టుకుని అలుపెరుగని పోరాటం చేశారు. చంద్రబాబు అందుబాటులో లేని సమయంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పిన భువనమ్మకు ధన్యవాదాలు. వైసీపీ పాలనలో బీసీలకు గౌరవం దూరమైంది. బీసీలకు సమున్నతమైన స్థానం, గౌరవం ఇచ్చిన ఘనత టీడీపీదే. నన్ను రెండుసార్లు ఎంపీని చేసిన ఘనత టీడీపీది. రానున్న కాలంలో బీసీలకు ప్రాధాన్యత, గౌరవం ఇచ్చే టీడీపీని ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు బీసీలంతా ముందుకు రావాలని కొనకళ్ల పిలుపు ఇచ్చారు.

## కార్యకర్తల కోసం కదిలివచ్చిన భువనమ్మ: కొల్లు



కార్యక్రమంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మన ప్రాంతానికి దారిలేని సమయంలో బ్రిడ్జిని నిర్మించిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ కుమార్తె మన ప్రాంతానికి రావడం చాలా ఆనందంగా ఉంది. తండ్రి, భర్త సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ రాజకీయాల్లో తలదూర్చని వ్యక్తి భువనమ్మ. ప్రపంచానికి ఏపీని పరిచయం చేసి, ప్రపంచపటంలో ఏపీకి ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసిన వ్యక్తి చంద్రబాబును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించింది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు మనస్తాపానికి గురై చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాల కోసం భువనమ్మ కదిలిరావడం అభినందనీయం. మచిలీపట్నం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయి. పోలాటితిప్ప, పాతేరు, పల్లెతుమ్మలపాలెం, కోన గ్రామాల్లో 1983కు ముందు వేరే గ్రామాలకు వెళ్లాలంటే కాలువలను పడవల్లో దాటాల్సిన పరిస్థితి ఉండేది. ఆ సమయంలో ఎన్టీఆర్ గిలకలదిండి నుండి పడవ ఎక్కి పోలాటితిప్పకు వచ్చి ఇక్కడ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మించి మన ప్రాణాలు కాపాడారు. గతంలో ఇక్కడ పనులు లేక వేరే ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. చంద్రబాబు పాలనలో భారత్ సాల్ట్ పరిశ్రమ తెచ్చి ఇక్కడే ఉపాధి కల్పించారు. భారత్ సాల్ట్‌ను కూడా వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారు. దీనికి సంబంధించిన 6,500 ఎకరాలపై వైసీపీ నేతల కన్ను పడింది. ఆ భూములను దోచుకోవాలని చూస్తున్నారు. భారత్ సాల్ట్ భూములనుమారిటైం బోర్డుకు అప్పజెప్పేందుకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటాం. బలహీన వర్గాలకు గుర్తింపునిచ్చిన పార్టీ తెలుగుదేశంపార్టీ. మత్స్యకారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీది. టీడీపీ పాలనలో మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. వైసీపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నాననే కారణంతో నన్ను అక్రమ కేసులో ఇరికించి జైల్లో పెట్టారు. ఆ సమయంలో నా కుటుంబానికి చంద్రబాబు కుటుంబం అండగా నిలిచింది. అక్రమ కేసులతో వేధించేవారికి రానున్న కాలంలో తగిన బుద్ధి చెబుతాం. టీడీపీ పాలనలో చంద్రన్న బీమా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకున్నాం. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలిసికట్టుగా పనిచేసి ప్రజా పాలనను సాధిస్తాం...కోల్పోయిన అభివృద్ధిని, సంక్షేమాన్ని తిరిగి తెచ్చుకుందామని కొల్లు అన్నారు.

చైతన్యరథం

# టీడీపీ తుది జాబితా విడుదల

- భీమిలి నుంచి గంటా, చీపురుపల్లికి కళా
- గుంతకల్లు నుంచి గుమ్మనూరు
- ఒంగోలు లోక్‌సభకు మాగుంట శ్రీనివాసులురెడ్డి

అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల తుది జాబితాను టీడీపీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 9 అసెంబ్లీ, 4 పార్లమెంట్ స్థానాల అభ్యర్థుల పేర్లతో జాబితా వెల్లడించింది. సందిగ్ధంలో ఉన్న చీపురుపల్లి, భీమిలి సహా మిగిలిన స్థానాలకూ అభ్యర్థులను ఖరారు చేసింది. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భీమిలి నుంచి పోటీ చేయనున్నారు. చీపురుపల్లికి ఆయన పేరు పరిశీలించినా.. చివరికి గతంలో పోటీ చేసిన భీమిలినే కేటాయించారు. కదిరి స్థానంలో అభ్యర్థిని తెదేపా మార్చింది. అక్కడ కందికుంట యశోద పేరును తొలుత ప్రకటించగా.. ఇప్పుడు ఆ స్థానంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌కు టికెట్ ఇచ్చింది. సీనియర్ నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు, కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల స్థానాన్ని ఆశించారు. పొత్తులో భాగంగా ఆ సీటు బీజేపీకి కేటాయించారు. దీంతో ఆ ఇద్దరు నేతలకు వేరే చోట అవకాశం కల్పించింది. చీపురుపల్లి అభ్యర్థిగా కళా వెంకట్రావు, విజయనగరం లోక్‌సభకు కలిశెట్టి అప్పలనాయుడును ఆ పార్టీ బరిలో నిలిపింది. వైసీపీ నుంచి పార్టీలోకి వచ్చిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు గుంతకల్లు అసెంబ్లీ స్థానం కేటాయించింది. ఒంగోలు లోక్‌సభ స్థానం నుండి ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బరిలో దిగనున్నారు.

**అసెంబ్లీ అభ్యర్థులు**

1. చీపురుపల్లి- కళా వెంకట్రావు
2. భీమిలి- గంటా శ్రీనివాసరావు
3. పాడేరు (ఎస్టీ) - కిల్లు వెంకట రమేశ్‌నాయుడు
4. దర్శి- గొట్టిపాటి లక్ష్మి
5. రాజంపేట- సుగవాసి సుబ్రహ్మణ్యం
6. ఆలూరు- వీరభద్ర గౌడ్
7. గుంతకల్లు- గుమ్మనూరు జయరామ్
8. అనంతపురం అర్బన్- దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్
9. కదిరి- కందికుంట వెంకటప్రసాద్

**లోక్‌సభ అభ్యర్థులు**

1. విజయనగరం- కలిశెట్టి అప్పలనాయుడు
2. ఒంగోలు- మాగుంట శ్రీనివాసులురెడ్డి
3. అనంతపురం- అంబికా లక్ష్మీనారాయణ
4. కడప- చిదిపిరాళ్ల భూపేష్ రెడ్డి

ఈ జాబితా విడుదలతో టీడీపీ మొత్తం 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ సీట్లకు గాను పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాలు, బీజేపీకి 10 అసెంబ్లీ, 6 లోక్‌సభ స్థానాలను టీడీపీ కేటాయించింది. మిగిలిన 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలకు టీడీపీ అభ్యర్థులను మూడు జాబితాల్లో ఖరారు చేసింది.



**కలిశెట్టి అప్పలనాయుడు**
విజయనగరం ఎంపీ అభ్యర్థి



**మాగుంట శ్రీనివాసులురెడ్డి**
ఒంగోలు ఎంపీ అభ్యర్థి



**అంబికా లక్ష్మీనారాయణ**
అనంతపురం ఎంపీ అభ్యర్థి



**చిదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి**
కడప ఎంపీ అభ్యర్థి



**కళా వెంకట్రావు**
చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి



**గంటా శ్రీనివాసరావు**
భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి



**కిల్లు వెంకట రమేశ్‌నాయుడు**
పాడేరు (ఎస్టీ) ఎమ్మెల్యే అభ్యర్థి



**గొట్టిపాటి లక్ష్మి**
దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి



**సుగవాసి సుబ్రహ్మణ్యం**
రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి



**వీరభద్ర గౌడ్**
ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి



**గుమ్మనూరు జయరామ్**
గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థి



**దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్**
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి



**కందికుంట వెంకటప్రసాద్**
కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి

## టూకీగా..

'టైటానిక్'లో రోజ్ ప్రాణాలు కాపాడిన

### తలుపు చెక్కకు వేలంలో కళ్లు చెదిరే ధర

చరిత్రలో అత్యంత విషాదభరితం అనదగ్గ సముద్ర ప్రయాణాల్లో టైటానిక్ ఉదంతం ఒకటి. ఈ విషాదంపై 'టైటానిక్' పేరుతో హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జేమ్స్ కామెరాన్ తెరకెక్కించిన చిత్రం కలెక్షన్ల సునామీ సృష్టించింది. 1997లో వచ్చిన ఈచిత్రం ఆస్కార్ వేదికపైనా 11 అవార్డులతో ప్రభంజనం సృష్టించింది. టైటానిక్ చిత్రం చివరలో హీరో జాక్ (లియొనార్డో డి కాప్రియో) తన ప్రియురాలు రోజ్ (కేట్ విన్ స్లెట్) కోసం తన ప్రాణాలను త్యాగం చేస్తాడు. ఒకరు మాత్రమే పట్టేంత ఓ తలుపు చెక్కపై పడుకుని గడ్డకట్టించే నీటి నుంచి రోజ్ తన ప్రాణాలు కాపాడుకోగా, ప్రియురాలి కోసం నీటిలోనే ఉండిపోయిన జాక్ చలికి గడ్డకట్టి ప్రాణాలు విడుస్తాడు. సినిమాలో రోజ్ ప్రాణాలు కాపాడిన ఆ తలుపు చెక్కను ఇప్పుడు వేలం వేయగా కళ్లు చెదిరే ధర పలికింది. వేలంలో రికార్డు స్థాయిలో రూ.5.98 కోట్లకు అమ్ముడు పోయింది. పలు సినిమాల్లో ఉపయోగిం చిన కాస్ట్యూమ్స్. సెట్ ప్రాపర్టీలు ప్లానెట్ హాలీవుడ్ అనే గొలుసుకట్టు రెస్టారెంట్-రిసార్ట్ యాజమాన్యం అధీనంలో ఉన్నాయి. ఇప్పుడా సంస్థ టైటానిక్ చిత్రంలో ఉపయోగించిన తలుపు చెక్క సహా పలు వస్తువులను వేలం వేసింది. ఇండియానా జోన్స్ చిత్రంలో ఉపయోగిం చిన కొరడాను వేలం వేయగా... ఆ కొరడాకు రూ.4.3 కోట్ల ధర పలికింది. స్పైడర్ మ్యాన్ సినిమాలో హీరో ఉపయోగించిన స్పైడర్ మ్యాన్ సూట్ కు రూ.1.04 కోట్లు ధర పలికింది.

### విజయసాయికి భంగపాటు

**ప్రచారంలో పట్టించుకోని ప్రజలు**

నెల్లూరు: ఎన్నికల ప్రచారంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఘోర అవమానం ఎదురైంది. నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి సీతారాంపురంలో ప్రచార రథంపైనుంచి ప్రసంగించేందుకు సిద్ధపడగా జనం ఒక్కసారిగా లేచివెళ్లిపోయారు. కార్యకర్తలు కూడా ఇంటిముఖం పట్టడంతో ప్రచార రథంపై ఉన్న నాయకులు ప్రజలను వెళ్లొద్దని, విజయసాయిరెడ్డి ప్రసంగించే వరకు ఆగాలని పదేపదే వేడుకున్నారు. భోజనాలు కూడా ఉన్నాయని, తినేసి వెళ్లాలని కోరినా ఫలితం లేకుండా పోయింది. మహిళలందరూ ఆగాలని, అందరికీ భోజనాలు ఉన్నాయని, పెద్దాయన (విజయసాయిరెడ్డి) మాట్లాడతారని ప్రచార రథంపై ఉన్న నేత మైక్‌లో ప్రకటించినా జనం ఏమాత్రం పట్టించు కోలేదు సరికదా.. వెనక్కి తిరిగి కూడా చూడలేదు. 'చెప్పేది వినండి, వెనక్కి రండి.. ఇటుచూడండి.వెళ్లిపోయే వాళ్లంతా మాకు కనిపిస్తున్నారు.మీరు పోవద్దు' అని మైక్‌లో పదేపదే వేడుకున్నా ఫలితం లేకపోయింది.

### పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

కాజీపేట: సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్తోన్న పద్మావతి ఎక్స్‌ప్రెస్ బీ 4 కోచ్‌లో పొగలు వచ్చాయి. దీంతో కాజీపేటలో శుక్రవారం రాత్రి గంటన్నర పాటు రైలును నిలిపివేశారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన రైలు... స్టేషన్ ఘన్‌పూర్ దాటిన తర్వాత పొగలు రావడం ప్రయాణికులు గమనించారు. సిబ్బందికి సమాచారమందించడంతో రైలును నెమ్మదిగా కాజీపేటకు తీసుకొచ్చారు. బ్యాటరీ క్యాప్ లీక్ కావడంతో పొగలు వ్యాపించినట్టు గుర్తించి మరమ్మతులు చేశారు. అనంతరం కాజీపేట నుంచి రాత్రి 10 గంటలకు రైలు బయలుదేరింది.

# జగన్‌రెడ్డి హామీలు - ముఖ్యమంత్రి మోసాలు

## అనంతపురం జిల్లాకు అన్నింటా మోసం

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- మరో మోసం చేయడానికి జగన్‌రెడ్డి బస్సుయాత్ర
- అమలుకు నోచుకోని 85శాతం గత హామీలు
- జిల్లాకు ఇచ్చిన 40 హామీల్లో 100% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర రేపు అనంతపురం జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జిల్లాలో రెండు రోజులపాటు బస్సు యాత్ర చేయనున్న జగన్‌రెడ్డి అనంతపురం, రాయదుర్గం, హిందూపురం మీదుగా పెనుగొండ వరకు పర్యటించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్దాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందునాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసంచేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

**విశ్వసనీయత కోల్పోయిన జగన్ రెడ్డి**

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

**స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం**

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే(0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9(1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468హామీలను (97.50 శాతం) జగన్‌రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

**అనంతపురం జిల్లాకు అన్నింటా మోసం**

గత పాదయాత్రలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 40హామీలివ్వగా అందులో ఒకటి కూడా గత ఐదేళ్లుగా నెరవేరలేదు. అమలుకు నోచుకోని ప్రధాన జగన్ హామీల వివరాలు: 1.గుత్తి మున్సిపాల్టీ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లిస్తాం. 2. గుత్తి ఉర్దూ స్కూల్‌లో పిల్లలకు వంట పని చేస్తున్న ఆయాలకు సకాలంలో జీతాలు చెల్లిస్తాం. 3.బసినే పల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. 4. బలరాం అనే వ్యక్తికి వైద్య ఖర్చుల కోసం అయ్యే రూ.14లక్షలు వైసీపీ నేతలు భరిస్తారు. 5. శింగనమల నియోజకవర్గంలో సకాలంలో సాగునీరు అందిస్తా. 6. హెచ్ఎల్‌సీ పనులు పూర్తిచేసి నీరుఅందిస్తా. 7.శింగనమల నియోజకవర్గంలో పంటలు ఎండిపోకుండా చూస్తా. 8.దాగల్లు రిజర్వాయర్ ముంపు గ్రామాల బాధితులను ఆదుకుంటాను. 9. పెన్నానది మీద బ్రిడ్జి నిర్మిస్తా. 10. రేషన్ షాపుల్లో అన్ని సరుకులు ఇస్తాం. 11.కరువు మండలాలు ప్రకటించే విధానం మారు స్తాం. 12. బీసీలకు 100 టిక్కెట్లు ఇస్తాం. 13. వృత్తి ఫెడరేషన్లకు జియో ట్యాగ్‌లు ఏర్పాటుచేస్తాం. 14.చని పోయిన ప్రతి గొర్రెకు రూ.8వేలు ఇస్తాం. 15.రాప్తాడు నియోజకవర్గంలో హంద్రీనీవా నుండి లేదా పీఏబీఆర్ నుండి పిల్ల కాలువలు కచ్చితంగా తీయిస్తాం. 16.రాప్తాడు నియోజకవర్గంలో అదనంగా లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొస్తా. 17.ఎవరికీ అన్యాయం జరగకుండా భూమి రీసర్వే చేయించి టైటిల్డ్ డాక్యుమెంట్లు ఇస్తాం. 18. హంద్రీనీవా, పీఏబీఆర్ పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేస్తాం. 20. సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి లేకుండా చూస్తాం. 21. పెద్ద పెద్ద జబ్బులకు ఖర్చుపెడుతున్న రూ.లక్షలరూపాయాల భారాన్ని తగ్గిస్తాం. 22. ఒక వారం జ్వరం వచ్చి ఎవరైనా ఇంట్లో ఉంటే వారికి రెండువేల రూపాయల సాయం. 23. పక్షపాతం వచ్చిన వారికి 3 వేల పెన్షన్ 4. ముస్లిమ్ రిజర్వేషన్లపై కమిటీని వేసి అమలు చేయిస్తాం. 25. ఉరవకొండలో పేదవారి ఇళ్లకు వైఎస్ కేటాయించిన 88 ఎకరాలు ఇస్తాం. 26. పీఏబీఆర్ డ్యామ్ ద్వారా ఇప్పేరు, మద్దిలాపురానికి నీళ్లు ఇస్తాం. 27. పుట్టపర్తి నియోజకవర్గంలో 193చెరువులు నింపుతాం. 28.పుట్టపర్తిని ఐటీ హబ్‌గా మారుస్తాం. 29. బుక్కపట్నం-కొత్త చెరువును కలుపుతూ రింగ్‌రోడ్డు వేస్తాం. 30. బుక్కపట్నం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. 31.అమడగుర్రు మండలంలో 10 వేల ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు 32. బొగ్గు కొనుగోళ్లలో అవినీతి లేకుండా చేస్తాం. 33. రేషన్‌లో వేలిముద్రలు పడకపోయినా బియ్యం ఇస్తాం. 34.చాగల్లు, పెండేకల్లు ప్రాజెక్టులకు నీటికేటాయింపులు చేస్తాం. 35. తుంగభద్ర హైలెవల్ కెనాల్ ద్వారా ఐదు నెలల పాటు నీరు అందిస్తాం. 36. హంద్రీ నీవా ప్రాజెక్టులో పిల్లకాలువలు తవ్వి లక్షా 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. 37. తాడిపత్రిలో గ్రానైట్, కడప స్టోన్ ఫ్యాక్టరీల రాయల్టీని తగ్గిస్తాం. 38. తాడిపత్రిలో గ్రానైట్, కడప స్టోన్ ఫ్యాక్టరీలకు కరెంట్‌ను యూనిట్ రూ. 3.70 పైసలకు ఇస్తాం. 39. బేతంచర్ల నాపరాయి పరిశ్రమలను పునరుద్ధరిస్తాం. 40. క్యాన్సర్ కీమో థెరపీ ఎన్నిసార్లైనా చేయించుకునే అవకాశం కల్పిస్తాం.

**ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?**

పైన పేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా అనంతపురం జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేధించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు

## జగన్ జమానాలో అవినీతికి అడ్డాగా ఏపీ

- *చేష్టలుడిగిన ఏసీబీ*
- *జనసేన నేత నాదెండ్ల మనోహర్ ధ్వజం*

అమరావతి (చైతన్యరథం): అవినీతిపై పై చర్యలు తీసుకోకుండా స్వయంగా ముఖ్యమంత్రే ఫైల్‌ను పక్కన పడేశారు.. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై 8,03, 612 ఫిర్యాదులు వస్తే ఏసీబీ అధికారులు ఏం చర్యలు తీసుకున్నారని జనసేన పీఏసీచైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కిందిస్థాయి ఉద్యోగులపై దాడులు చేసేందుకు మాత్రమే ఏసీబీని వినియోగించు కుంటున్నారు. మంత్రులు, వారి పేషీలపై, అధికార పార్టీ నాయకులపై వచ్చిన ఫిర్యాదుల గురించి మాత్రం పట్టించుకోలేదు. రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా. అవినీతి జరగలేదని సీఎం జగన్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకుంటున్నారు. ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14400కు 8.03 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. మంత్రులు, వారి పేషీలపై 2.06 లక్షలు, ఎమ్మెల్యేల అవినీతిపై 4.39 లక్షల ఫిర్యాదులు వస్తే ఏం చర్యలుతీసుకున్నారు? అధికారిక సమీక్షలోనే ఏసీబీ డీజీ ఎవరని సాక్షాత్తూ ముఖ్యమంత్రే అడిగారు. ఏసీబీ గురించి ముఖ్యమంత్రే..మర్చిపోయారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడున్న యాక్టింగ్ డీజీపీనే ఏసీబీ డీజీగా కూడా వ్యవహరిస్తు న్నారు. రాష్ట్రంలో అవినీతి తాండవిస్తుంటే. ఒక్క రూపాయి అవినీతి జరగలేదని మీకు మీరే సెల్ఫ్ సర్టిఫికెట్ ఎలా ఇచ్చుకుంటారు? ఐదేళ్లుగా అవినీతి జరగలేదని ఏసీబీ అధికారులు ఎలా చెబుతారు? ఫిర్యాదులపై ఏటా మీడియాకు చెప్పే ఏసీబీ..కొన్నాళ్లుగా చెప్పడం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో అవినీతిపై అహ్మదాబాద్ ఐఐఎం నివేదికను బుట్టదాఖలు చేశారు. మా ప్రభుత్వం వచ్చాక కుంభ కోణాలపై చర్యలు తీసుకుంటామని నాదెండ్ల స్పష్టం చేశారు.





### టీడీపీలోకి హీరో నిఖిల్

సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ యాదవ్ హైదరాబాద్‌లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# డీజీపీని, ఇంటెలిజెన్స్ చీఫ్‌ను తక్షణం మార్చేయాలి

- 'కోడ్' వచ్చినా అధికార పార్టీ సేవలోనే పోలీసులు
- టీడీపీ నేతలపై ఆగని దాడులు
- యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు
- అడ్డుకోకపోగా సహకరిస్తున్న పోలీసులు
- ఆర్టీసీ బుల్లెట్‌ప్రూఫ్ బస్సులను సీఎం వాడకూడదు, వెనక్కి తెప్పించాలి
- సీఈఓకు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులపై పెచ్చుమీరుతున్న దాడులను నిరోధించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య కోరారు. పట్టపగలే టీడీపీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్న డీజీపీని, ఇంటెలిజెన్స్ ఏడీజీని ఎన్నికల విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి, విద్యా వ్యవస్థను ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ భ్రష్టు పట్టించారన్నారు. పలువురు అధికారులు ఎన్నికల కోడ్‌ను బేఖాతరు చేసున్నారన్నారు. ఈ మేరకు శుక్రవారం సీఈఓ ముఖేష్ కుమార్ మీనాను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా పోలీసులు మాత్రం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తు న్నారని సీఈఓకి అందించిన ఫిర్యాదులో పేర్కొన్నామ న్నారు. పట్టపగలే మా కార్యకర్తలపై దాడులు జరుగు తున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకూడదని పోలీసులే మా కార్యకర్తలను బెదిరిస్తున్నారు. టీడీపీ నాయకులపై దాడులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలను సీఈఓకు అందజేసిన లేఖలో పొందుపరిచామని వర్ల తెలిపారు.




హైకోర్టు, ఎన్జీటీ ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ లెక్క చేయకుండా రాష్ట్రంలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని సీఈవోకు ఫిర్యాదు చేశాం. విచ్చలవిడిగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా పోలీసులు తనిఖీలు చేయకుండా సహకరిస్తున్నారు. దాడులను నియంత్రించడంలో విఫలమైన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్(ఏడీజీ) సీతారామాంజనేయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

ఎన్నికల నిష్పక్షపా తంగా జరగాలంటే వారిద్దరినీ ఎన్నికల విధుల నుంచి తప్పించాలని సీఈవోను కోరామని వర్ల చెప్పారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దొరికిన వైసీపీ తాయి లాల డంప్‌పై సమగ్ర విచారణ జరపాలని సీఈఓను వర్ల రామయ్య కోరారు. డంపు స్వాధీనంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తిరుపతి కలెక్టర్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకోడ్ అమల్లోకి వచ్చినందున ఆర్టీసీ ఇటీవల కొన్న రెండు బుల్లెట్ ప్రూఫ్ బస్సులను ముఖ్యమంత్రి జగన్ వినియోగించడానికి వీల్లేదన్నారు. వెంటనే ఆర్టీసీ బస్సులను జగన్‌రెడ్డి వెనక్కి పంపాలని డిమాండ్ చేశారు.

# జగన్ మెప్పు కోసం వేషాలు

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డిపై మండిపడ్డ కంభంపాటి
- రూ.1000 కోట్ల విద్యాశాఖ నిధులు దారిమళ్లింపు
- యథేచ్ఛగా సొంత ఖర్చులకు వాడుకున్న వైనం
- వర్శిటీలను కలుషితం చేస్తున్న ఆంధ్రా, నాగార్జున వీసీలు



అమరావతి: రాష్ట్రంలో అధికారుల సొంత ఖర్చులకు కూడా విద్యా మండలి నిధులను వాడుకుంటున్నారని, జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు ఉన్నతాధికారులు ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డిలు విద్యార్థుల భవిష్యత్తులతో చెలగాటమాడుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కంభంపాటి రామ్మోహన్‌రావు మండిపడ్డారు. దాదాపు రూ.వెయ్యి కోట్ల నిధులను దారి మళ్లించి విద్యాశాఖను నిర్వీర్యం చేశారని అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న రామ్మోహన్‌రావు.. విద్యాశాఖను జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా నిర్వీర్యం చేసిందో వివరించారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశాడు. ముఖ్యంగా అధికారం దుర్వినియోగానికి పాల్పడి విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. విద్యార్థి లోకమంతా గౌరవించే గురువులను విద్యాశాఖ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. అర్ధరాత్రి వేళ టీచర్లతో వీడియో కాన్ఫరెన్సులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సమస్యల ను పరిష్కారం కోసం టీచర్లు రోడ్లపైకి వస్తే, ప్రభు త్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న కక్షతో వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారు. జగన్ మెప్పు కోసమే ప్రవీణ్ ప్రకాష్ ఈ రకంగా వ్యవహరిస్తున్నాడు. మూతపడే బైజూస్ లాంటి సంస్థకు రూ.500కోట్లు ధారాదత్తం చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని కంభంపాటి విమర్శించారు.

### జగన్ మెప్పు కోసమే..

విద్యా మండలి వ్యవస్థను వైసీపీ కార్యాలయంలా, జగన్ లోటస్ పాండ్ ప్యాలెస్‌లా మార్చేసి, దానికంటూ విధివిధానాలు లేకుండా విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి వైసీపీ కార్యకర్తలా పని చేస్తున్నారు. వైసీపీ బహిరంగ సభలకు విద్యార్థులను పంపాలని విద్యా సంస్థలను బెదిరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టీచర్లు కూడా లేని 292పాఠశాలలను జూనియర్ కాలేజీల్లా మార్చారు. వాటిలో దాదాపు 115కాలేజీల్లో అడ్మిషన్‌లు కూడా జరగలేదు. ఎవరి ప్రయోజనాల కోసం ఆ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చారో తెలియదు. విద్యాశాఖ మంత్రి, అధికారుల ఖర్చులన్నీ కూడా ఉన్నత విద్యా మండలే భరిస్తోంది. ఆఖరికి ప్రభుత్వ సలహాదారుడి కిరాయి కారు ఖర్చు కూడా విద్యా మండలి భరిస్తోంది. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా చేయకుండా ఆ డబ్బులను ఇతర సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని కంభంపాటి మండిపడ్డారు.

### విశ్వవిద్యాలయాలను కలుషితం చేశారు...

రాజకీయాలు చేయడంపై ఉన్న శ్రద్ధ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడంపై లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 25 విశ్వవిద్యాలయాల్లో 80 శాతం అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల కోర్సులు సరిగా జరగడం లేదు. చాలా కోర్సులు కాంట్రాక్టు లెక్చరర్లతోటే బోధిస్తున్నారు. దీనిపై ఎప్పుడూ సమీక్ష జరపలేదు. విద్యా ప్రమాణాలు పెంచడంపై ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. విద్యా వ్యవస్థను వాళ్ళ జేబు సంస్థగా మార్చుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీ ప్రసాద్‌రెడ్డి, నాగార్జున వర్శిటీ వీసీ రాజశేఖర్‌లు జగన్ భక్తులుగా వ్యవహరిస్తూ,విశ్వవిద్యాలయాలను కలుషితం చేస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కంభంపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రూ.1000 కోట్ల నిధులు దారి మళ్లింపు

దాదాపు రూ.1000 కోట్లు విద్యాశాఖ నిధులు దారి మళ్లించారు.గతంలో హెల్త్ యూనివర్సిటీ దగ్గర నుంచి రూ.400 కోట్లు, రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఏపీ ఇంటర్ బోర్డ్‌కు వచ్చిన రూ.230 కోట్లు, 20 ఏళ్లుగా విద్యార్థులు కట్టిన రూ.110 కోట్ల ఫీజులు దోచుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కోసం ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.175 కోట్లు ప్రభుత్వం నిలిపివేసింది. ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు చెల్లించిన రూ.75కోట్లు దారి మళ్లించారు. విద్యాశాఖకు వచ్చిన డబ్బులన్నింటినీ సొంత ఖర్చులు కోసం వాడేసుకున్నారు. ప్రవీణ్ ప్రకాష్,హేమచంద్రారెడ్డిలు వారిపదవులను అడ్డంపెట్టుకొని విద్యార్థుల జీవితాలతో ఆదుకుంటూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. మరో 45రోజుల్లో ఈ ప్రభుత్వం దిగిపోతుంది.. భావిభారత పౌరుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని వదిలిపెట్టేది లేదని రామ్మోహన్‌రావు హెచ్చరించారు.



ఉమ్మడి తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాల్లో..

## ముగిసిన నిజం గెలవాలి

*- 22 కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ*

అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో ఈ నెల 26వ తేదీ ప్రారంభించిన నిజం గెలవాలి యాత్ర శుక్రవారం ముగిసింది. పోలవరం,చింతలపూడి, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, గన్నవరం, నూజివీడు, గుడివాడ, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లో పర్యటించి 22మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. ఈ సందర్భంగా భువనేశ్వరికి అడుగడుగునా పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా మచిలీపట్నం వచ్చిన భువనేశ్వరి అక్కడ గంగపుత్రుల కుటుంబాలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనేశ్వరికి మచిలీపట్నం నియోజ కవర్గ గంగపుత్రుల కుటుంబాలు తమ కష్టాలు విన్నవించుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మత్స్యకారుల ప్రాంతాల్లో సమస్య లన్నీ పరిష్కరిస్తారని భువనేశ్వరి హామీ ఇచ్చారు. పర్యటన ముగించుకుని భువనేశ్వరి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ వెళ్లారు.

# తెలుగువారందరికీ స్ఫూర్తిదాయకమైన రోజు

*- టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కంభంపాటి శుభాకాంక్షలు*

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా తెలుగువారందరికీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహనరావు శుభాకాంక్షలు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాలతో పాటు, దేశ, విదేశాల్లో ఉన్న తెలుగువారందరికీ ఇది స్ఫూర్తిదాయకమైన రోజు.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని శిఖరాగ్రాన నిలబెట్టినరోజు..ప్రతి కార్యకర్తలో ఉత్తేజం నింపేరోజు అన్నారు. 42ఏళ్లుగా పసుపుజెండా భుజాన మోస్తున్న కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండ. కార్యకర్తల బలగమే టీడీపీని శత్రుదుర్భేద్యమైన కంచుకోటగా నిలిపింది. పార్టీ ఏడాది బిడ్డగా ఉన్నప్పుడే ఎన్నో ఆటుపోట్లను ఎదిరించి దీటుగా నిలబడింది, 42 ఏళ్ల ప్రస్థానంలో ప్రతి సంక్షోభంలో రెట్టింపు బలం పుంజుకుంది.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్రం కోసమే పరితపించింది, ప్రజలకోసమే పాటుబడింది. ఎన్టీఆర్ హయాంలో తొలి పుష్కరం,చంద్రబాబు హయాంలో మలి 3పుష్కరాలు, మరో 10పుష్కరాలకు సరిపడా సంస్థాగత బలంగల పార్టీ తెలుగుదేశం.అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమమే తెలుగుదేశం జెండా..అజెండా అని కంభంపాటి స్పష్టం చేశారు. "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లన్న" ఎన్టీఆర్ మార్గం, చంద్రబాబునాయకత్వమే పార్టీకి శ్రీరామ రక్ష. తెలుగుదేశంపార్టీ వర్ధిల్లాలి.. జోహార్ ఎన్టీఆర్.. చంద్రబాబు జిందాబాద్ అని కంభంపాటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చైతన్యరథం

### కడప, తిరుపతి, కర్నూలు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో

# నేడు, రేపు చంద్రబాబు ప్రజాగళం సభలు



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 30, 31 (శని, ఆదివారాలు) తేదీల్లో కడప, తిరుపతి, కర్నూలు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. 29వ తేదీ రాత్రి నెల్లూరు జిల్లా వింజమూరులో బసచేసిన చంద్రబాబు 30వ తేదీ ఉదయం హెలికాప్టర్‌లో బయలుదేరి కడప జిల్లా ప్రొద్దుటూరు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ప్రొద్దుటూరులోని పుట్టపర్తి సర్కిల్‌లో జరిగే ప్రజాగళం బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో బయలుదేరి తిరుపతి జిల్లా నాయుడుపేట చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు నాయుడుపేట బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం బహిరంగ సభలో పాల్గొంటారు. తరువాత అదే జిల్లా శ్రీకాళహస్తి చేరుకుని 5.30 నుండి రాత్రి 7.00 గంటటల వరకు పట్టణంలోని బేరివారి మండపం జంక్షన్‌లో జరిగే ప్రజాగళం బహిరంగసభలో పాల్గొంటారు. రాత్రికి శ్రీకాళహస్తిలోనే బస చేస్తారు.

31వ తేదీ ఉదయం శ్రీకాళహస్తి నుండి బయలుదేరి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు చేరుకుంటారు. ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఎమ్మిగనూరు తేరు వీధి సెంటర్‌లో జరిగే ప్రజాగళం బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి ప్రకాశం జిల్లా మార్కాపురం చేరుకుంటారు. మధ్యాహ్నం 3.10 నుండి సాయంత్రం 4.30 వరకు మార్కాపురం క్లాక్‌టవర్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో బాపట్ల చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు బాపట్లలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో జరిగే ప్రజాగళం బహిరంగసభలో పాల్గొని, రాత్రికి బాపట్లలోనే బస చేస్తారు.

# చర్చిలో భువనేశ్వరి ప్రత్యేక ప్రార్థనలు



మచిలీపట్నం(చైతన్యరథం): నిజం గెలవాలి పర్యటన కోసం మచిలీపట్నం చేరుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మచిలీపట్నం నోబుల్ ప్యారిష్ చర్చిలో గుడ్ ఫ్రైడే ఆరాధనలో పాల్గొన్నారు. భువనేశ్వరి కోసం చర్చి ఫాదర్ ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. భువనేశ్వరితో పాటు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ పాల్గొన్నారు. వీరికి నోబుల్ ప్యారిష్ చర్చి దైవసేవకులు గుడ్ ఫ్రైడే ఆశీస్సులు అందించారు.

# చిలకలూరిపేటలో వైసీపీ ఖాళీ

### హైదరాబాద్‌లో లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన మల్లెల రాజేష్

చిలకలూరిపేట / హైదరాబాద్ (చైతన్యరథం): కొద్ది రోజులుగా కాక రేపుతోన్న చిలకలూరిపేట రాజకీయం కొత్త మలుపు తిరిగింది. అభ్యర్థులతో ఆటాడుకుంటోన్న అధికార వైకాపాకు స్థానికంగా ఊహించని భారీ షాక్ తగి లింది. అవమాన భారం, అసంతృప్తితో రగిలిపోతున్న వైకాపా సీనియర్ నాయ కులు, ఇంతకాలం పెద్దదిక్కుగా ఉన్న మల్లెల రాజేష్‌నాయుడు ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెబుతూ సంచలన నిర్ణయం తీసు కున్నారు. నేరుగా హైదరాబాద్ చేరుకున్న ఆయన తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో పసుపుకండువా కప్పుకున్నారు. రాజేష్ నాయుడితో పాటు లోకేశ్ సమక్షంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, 10మంది కౌన్సి లర్లు, ఒక జడ్పీటీసీ సభ్యుడు, ఇద్దరు సర్పంచులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరడంతో చిలకలూరిపేటలో వైకాపా భారీ కుదుపునకు లోనయింది. ప్రస్తుతం ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ఉండి, మంత్రి గా బాధ్యతలు నిర్వహిస్తోన్న మంత్రి విడ దల రజనిపైనా కొన్నిరోజుల క్రితమే సం చలన ఆరోపణలు చేశారు రాజేష్ నా యుడు. కొన్ని నెలల క్రితం వరకు వైసీపీ సమన్వయకర్తగా కూడా ఉన్న ఆయన మంత్రి రజని రూ.6.5కోట్లు డబ్బు తీసు కుని మోసం చేశారని వెల్లడించారు. అదే విషయంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల వద్ద పంచాయితీ కూడా జరిగిందని బాంబు పేల్చారు. అనంతరం పరిణామా ల్లోనే అకస్మికంగా చిలకలూరిపేట అభ్యర్థి ని మార్చిన సీఎం జగన్ రాజేష్‌నాయుడు స్థానంలో కావటి మనోహర్ నాయుడుకు బాధ్యతలు ఇచ్చారు. అప్పట్నుంచి చిలక లూరిపేటలో మౌనంగా ఉన్న రాజేష్ నాయుడు అనుచరులు, సన్నిహితులతో చర్చల తర్వాత కీలక నిర్ణయం తీసుకు న్నారు. గెలిచే వైపు నిల బడాలని తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి వైకాపా అధి ష్ఠానానికి ఝలక్ ఇచ్చా రు రాజేష్‌నాయుడు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైసీపీ విజయానికి తనతోపాటు



ఎంతోమంది నాయకులు దోహద పడ్డార న్నారు. కొంతకాలంగా అక్కడ జరుగు తున్న విపరీత పరిణామాలు, ఆ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై విసిగిచెంది తమకు జరిగిన తీవ్ర అన్యాయాన్ని భరించలేకే వైసీపీని వీడాల్సి వచ్చింద న్నారు. ఐదేళ్లుగా చిలకలూరిపేటలో మంత్రి విడదల రజిని భూదందాలు మొదలు.. నిరుపేదలు, చిన్న చిన్న వ్యక్తుల పొట్టకొట్టడం కూడా జరిగింద న్నారు. ఆ తర్వాతే చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యం, అక్కడ ఎందుకు పనికిరానని తెలుసుకొని గుంటూరు పశ్చిమలో సీటు సాధించుకున్నారన్నారు. కానీ ఆమె తిరిగి చిలకలూరిపేటలో కూడా పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు రాజేష్ నాయుడు. ఇక్కడ ఆమె పెత్తనాన్ని సహించేది లేదని తామంతా ముక్తకంఠంతో విభేదించాం అన్నారు. స్థానికనేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, ఖాతరు చేయకుండా వైసీపీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని ఖండించామన్నారు తెలిపారు రాజేష్ నాయుడు. స్థానిక వ్యక్తికే సీటు కేటాయించాలని ఎన్నోసార్లు కోరిన పట్టించు కోలేదన్నారు. అందుకే మన చిలకలూరిపేటను మనమే బాగుచేసుకోవాలనే ఉద్దేశంతో మనది చిలకలూరిపేట నినాదంతో ప్రత్తిపాటి పుల్లారావును బలపరచాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. చిలకలూరిపేటతో పాటు రాష్ట్రంలో కూడా వైసీపీకి భవిష్యత్తు ఉండదని, వైసీపీ విధానాలతో విసిగెత్తిపోయిన జనం తిరుగుబావుటా ఎగురవేస్తున్నారని అన్నారు. ఈ పరిణామాలపై స్పందించిన ప్రత్తిపాటి వైసీపీలో జరుగుతున్న అన్యాయాలకు, దుర్మార్గాలకు విసిగి వేసారి ఆ పార్టీకి రాజీనామా చేసి లోకేశ్ సమక్షంలో తెదేపాలో చేరారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు, యుతను దృష్టిలో పెట్టుకుని వీరంతా తెలుగుదేశం పార్టీలోకి రావడం జరిగిందన్నారు. వైసీపీ నుంచి తెదేపాలోకి వచ్చేందుకు అనేకమంది చొరవ చూపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో కెల్లా అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు, లోకేశ్, పవన్, మోదీకి బహుమతిగా అందిస్తామన్నారు. రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజేష్ నాయుడిని నియమిస్తూ రెండ్రోజుల్లో ఉత్తర్వులు ఇస్తారని అన్నారు. వైసీపీ ఖాళీ అవుతుందని ముందు నుంచి చెబుతూనే ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ నుంచి తెదేపాలోకి మరిన్ని చేరికలుంటాయని ఆయన స్పష్టం చేశారు.



# టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



అమరావతి (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడే లక్ష్యంతో ఏర్పాటై, 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ 43వ వసంతంలోకి అడుగు పెట్టడంపై పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ, జాతీయ భావాలతో జాతి అభివృద్ధి కోసం పాటు పడిందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. కేంద్రంలోనూ ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించింది. రాక్షస పరిపాలనకు, రాజ్యాంగ వ్యతిరేక పాలనలను అంతమొందించి ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన నాయకుడు ఎన్టీఆర్. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని అభ్యున్నతి మార్గంలో నడిపించంది. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదలకు అండగా నిలిచారు. పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పేదల అభివృద్ధే అజెండాగా నాడు ఎన్టీఆర్ పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించారు. అదే స్ఫూర్తితో, అదే నినాదంతో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించిన నాయకుడు చంద్రబాబు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా నడచుకునే తెలుగుదేశం పార్టీ మరో వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషకరమని పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీని నాడు ఏ పరిస్థితుల్లో స్థాపించారో ఇప్పుడు కూడా అదే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. తెలుగుదేశం పార్టీ కావాలంటూ ప్రజలు నినదిస్తున్నారని నేతలు పేర్కొన్నారు. మరో 45 రోజుల్లో మరోసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందన్నారు. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్, జాతీయ అధికార ప్రతినిధి కంభంపాటి రామ్మోహనరావు, నూజివీడు టీడీపీ అభ్యర్థి కొలుసు పార్థసారధి, నాలెడ్జి సెంటర్ ఛైర్మన్, జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, సీనియర్ నాయకులు ఎ.వి.రమణ, వేమూరి ఆనందసూర్య, బుచ్చి రాంప్రసాద్, వీరంకి వెంకట గురుమూర్తి, మన్నవ సుబ్బారావు, పిల్లి మాణిక్యరావు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### తిరస్కారపర్వం!

# వేదాలు వల్లిస్తున్న జగన్!

## మాటకు మాట



రాష్ట్రం రూపురేఖలు మార్చేందుకు మనమంతా సిద్ధమవుదాం..: జగన్



# బీసీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం !

- బీసీ పంతం వైసీపి అంతం చేసేలా బీసీలు పని చేయాలి
- బీసీల అభివృద్ధి తెలుగుదేశం పార్టితోనే సాధ్యం
- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్



**పూతలపట్టు (చైతన్యరథం):** బీసీల పంతం వైసీపిని అంతం చేసేలా బీసీలు పని చేయాలని పూతలపట్టు టిడిపి, జనసేన, బీజేపి పార్టి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం బంగారుపాళ్యం మండలం, కీరమంద గ్రామంలో క్లస్టర్-9 పరిధిలోని జయహో బీసీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ జయహో బీసీ కార్యక్రమంకు చిత్తూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ లు ముఖ్య అతిధిగా హాజరై సమావేశంలో పాల్గొన్నారు. ఈ జయహో బీసీ కార్యక్రమంకు బంగారుపాళ్యం మండలం నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరై విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి మురళిమోహన్ బీసీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ..బీసీల సంక్షేమమే తెలుగుదేశం పార్టి లక్ష్యమని, తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నుముక అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అన్నారు. పేరుకే నా బీసీలు అంటూ బీసీలను జగన్ తొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నారనే విషయం బీసీలు తెలుసుకోవాలన్నారు. బీసీల పంతం వైసీపి అంతం చూసేలా ప్రతి బీసీలు పని చేయాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టికి బీసీల ఆదరణ చూసీ జగన్ ఓర్చుకోలేక బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు.

## పుత్తా ఆధ్వర్యంలో కోగటంలో ఎన్నికల ప్రచారం



**కమలాపురం (చైతన్యరథం):** నియోజక వర్గం లోని కోగటం గ్రామం నందు పుత్తా నరసింహారెడ్డి నాయకత్వం బలపరచవలనిందిగా ముస్లిం మైనారిటీలను టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ కోరారు. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి కరీం, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, బిటీడీపీ నాయకులు దర్బార్, మైనారిటీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంజూరు అహమ్మద్ మిత్రుడు సీమన్ కలిసి సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు గెలిపిస్తామని పుత్తా నరసింహా రెడ్డికి హామీ ఇచ్చారు.పుత్తా నరసింహా రెడ్డి 70 సంవత్సరాలు దాటినప్పటికి భగ భగ ఎండలో ప్రజల కోసం ప్రచారం చేస్తుంటే తిరిగి ప్రజలు మాకోసం ఇంత కష్ట పడుతు న్నారు. ఎండలో మా ఇంటికి వచ్చినారు మాకోసం, యువత కోసం, రైతులకోసం, విద్యార్థుల కోసం నిన్ను ఎమ్మెల్యేను చేస్తాము అని గంటా పదంగా చెప్పుతూ అయనకు శ్రమ కలగకుండా చేస్తు న్నారు. మద్దతుగా నిలిచిన ముస్లిం మైనారిటీ, అగ్రవర్ణ పేదలకు టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గౌరు చరితారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**పాణ్యం (చైతన్యరథం):** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఓర్వకల్లు మండలం హుస్సేనాపురం గ్రామంలో టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, మండల మైనారిటీ నాయకుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఉపవాస దీక్షను విరమించిన ముస్లిం సోదర, సోదరీమణులకు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరు చరితరెడ్డి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ గౌరు వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మైనారిటీలను దోచుకున్న ప్రభుత్వం వైసీపీ అని వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి యన్ యం డి ఫరూక్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి మండల నాయకులు నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తమ రెడ్డి,నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ , ఉప సర్పంచ్ సమీనా బేగం,వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ వైసీపీకి భారీ షాక్

- వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన 100 వైసీపీ కుటుంబాలు



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** నియోజవర్గంలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మెల్యే కంచుకోటలో బీటలు బారాయని ఉమ్మడి ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. యర్రకుంట్ల టౌన్ వైసీపీ వర్గానికి చెందిన 100 వైసీపీ కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో చేరారు. ఆమె వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

# తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ



**పాలకొండ (చైతన్యరథం) :** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశమని టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు గండి రామినాయుడు, గంటా సంతోష్‌కుమార్ అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు.. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారన్నారు. ఎంతో మంది మహనీయుల స్ఫూర్తితో 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలి పోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తెదేపా కృషి చేస్తోందని పేర్కొన్నారు.



**పులివెందలో...** తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి సోదరుడు మారెడ్డి జయభారత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు అజ్జగుట్టు రఘునాథరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, తెలుగుదేశం పార్టీని నాలుగు దశాబ్దాలుగా తమ భుజాలపై మోస్తున్న కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు. 42 ఏళ్ల పార్టీ చరిత్రలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం టీడీపీ కార్యకర్తలపై నిత్యం దాడులకు పాల్పడుతూ ఎన్నో ఇబ్బందులకు గురి చేసిందని అయినా అన్నింటికి తట్టుకుని నిలబడిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో టీడీపీ గెలవడం ఖాయమన్నారు.



**విజయనగరంలో...**తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అశోక్ బంగ్లాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, అయన సతీమణి పూసపాటి సునీల గజపతి రాజు, విజయనగరం శాసనసభ తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ముందుగా పూసపాటి అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ జెండాను అవిష్కరించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులు అర్పించారు. తదుపరి విజయనగరంతో అను బంధం కలిగిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. తరువాత ప్రస్తుత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజుని పార్టీకి చెందిన పెద్దలు ఆశీర్వదించి, ప్రజాసేవలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆమెను దీవించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త పప్పు సంతోష్ గత సంవత్సరం మరణించడం జరిగింది, వారి ఇద్దరి పిల్లల చదువు నిమిత్తం తల్లి లక్ష్మికి రూ. 25,000/- ల చెక్కును అందజేసిన పూసపాటి అశోక్ గజపతి రాజు కుటుంబ సభ్యులు. అనంతరం వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారిని గౌరవిస్తూ శాలువాతో సన్మానించి వారికి జ్ఞాపికలు బహుకరించారు.



**గిద్దలూరులో..** తెలుగు రాష్ట్రాల్లోని బడుగు, బలహీన వర్గాల కోసం అన్న నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి జెండా అవిష్కరణ చేసి అనంతరం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన అధ్యుదు అన్న తారకరామారావు అని, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు, బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం అని, ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా చంద్రబాబు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని ఆ దిశగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పార్టీ అండగా నిలిచిందన్నారు. అన్నీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలు లబ్ధి చేకూరుస్తాయని, రాబోయే ఎన్నికల్లో ఎన్టీఆర్ ఆశీర్వాదంతో తెలుగుదేశం అధికారంలోకి రావటం తధ్యం అన్నారు..

# బాబాయిని ఎవరు చంపారో ప్రజలందిరికీ తెలుసు..

## - నిందితులను పక్కన పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు

**మైలవరం (చైతన్యరథం):** జగన్‌రెడ్డి కట్టుకథలకు మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, రాబోయేది ఎన్డీయే ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి వివేకా హత్య విషయంలో కనీసం పెట్టించుకోకుండా ఇప్పుడు ఎన్నికల వేళ చిన్నాన్న హత్య అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొంది, అధికారంలోకి వచ్చాక ఐదేళ్లుగా కేసును నీరుగార్చారని విమర్శించారు. నిందితుల అరెస్టును సైతం వ్యవస్థలను ఉపయోగించి అడ్డుకున్నారని విమర్శించారు. హంతకులను వెంటబెట్టుకుని తిరుగుతూ ఓట్లు ఎలా అడుగుతున్నారని నిలదీశారు. బాబాయి హత్యను గుండెపోటుగా మార్చాలనుకుంటే.. గొడ్డలి పోటు అని బయటపడిందని గుర్తు చేసారు. బాబాయిని ఎవరు చంపారో ఆ దేవుడికే కాదు ప్రజలందరికీ తెలుసునని, వైయస్ జగన్ పాలనలో న్యాయం జరగదు.. నిందితులను పక్కన పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని, హంతకులకు, తనకు ఓట్లు వేయొద్దంటున్న చెల్లెళ్ళకు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.

**42 ఏళ్లుగా పేదవాడి పక్షాన నిలిచిన జెండా.. తెలుగుదేశం జెండా !**

తెలుగుదేశం పార్టీ 42 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. 1982 మార్చి 29న



మన తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీ పెట్టారన్నారు. "నేను తెలుగోడిని, తెలుగు బిడ్డను తెలుగుదేశమే.. నా రాజకీయ పార్టీ అని నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించారు.. కులమతాలకు అతీతంగా తెలుగుగడ్డను అభివృద్ధి చేశారని".. అన్నారు. ప్రతిక్షణం తెలుగు వారి అభ్యున్నతి కోసం నిలిచిన పార్టీ.. తెలుగుదేశం పార్టీ అన్నారు. ఎక్స్ వేదికగా క్రైస్తవులందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే గుడ్ ఫ్రైడేను క్రైస్తవ సోదరులు, సోదరీమణులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# దేశానికి మార్గదర్శకం ఎన్టీఆర్ ఏజెండా

## - బడుగులకు రాజ్యాధికారం కల్పించింది టీడీపీయే : ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

**గన్నవరం (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రూపొందించిన ఏజెండా నేడు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్న గూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమం నిర్వహించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... 1983లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ విధానాన్ని రద్దు చేసి హార్స్ పవర్ కు 50 రూపాయల విధానాన్ని తీసుకు రావడం వలన గన్నవరం మెట్ట ప్రాంతంలో రైతులు సబ్ మెర్సిబుల్ పంపు సెట్లు ను ఏర్పాటు చేసుకుని గత నలభై రెండు సం!!లు గా పామాయిల్, చెరుకు,మిర్చి,మొక్కజొన్న,ప్రత్తి తదితర వాణిజ్య పంటలు సాగు చేసి వాటి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించారని దీనికి మూలకారకుడు ఎన్టీఆర్ అని



అన్నారు. ఇవే కాకుండా రెండు రూపాయలకు కిలో బియ్యం,పక్కా ఇల్లు,జనతా వస్త్రాలను పంపిణీ, సహకార సంఘాలను ప్రక్షాళన చేసి సింగల్ విండో వ్యవస్థను తీసుకు వచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. స్థానిక సంస్థల్లో భారదేశంలో మొట్ట మొదటిసారిగా బీ.సీ వర్గాలకు, మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు.ఎన్టీఆర్ తర్వాత టిడిపి తరపున అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పరిగెత్తించి,పోలవరం ప్రాజెక్టును 71 శాతం పూర్తి చేసి,కియా కార్ల ఫ్యాక్టరీ వంటి పారిశ్రామిక పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు వచ్చారన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి తెలుగుదేశం కృషి



## - టీడీపీ,బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం (చైతన్యరథం):** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేస్తుందని గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి యార్లగడ్డ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి గుడిసె, కార్మికుడి చక్రం, రైతన్న, నాగలి జెండాగా వారి సమస్యల పరిష్కారమే ఎజెండాగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తిరుగులేని ఆధిక్యం సాధించి రాష్ట్రంలో అధికారం పగ్గాలు చేపట్టి, కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించి, దేశ రాజకీయాల్లోనే తెలుగుదేశం పార్టీ పెను సంచలనం సృష్టించిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవం అన్న ఎన్టీ.రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తోపాటు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారని వివరించారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని కొనియాడారు. ఎన్టీ.రామారావు అడుగుజాడల్లోనే చంద్రబాబు నాయుడు పయనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో అగ్ర పథాన నిలిపారని తెలిపారు. అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ఈ రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమం పేరుతో ప్రజలను దోచుకుంటుందని అర్హులకు సంక్షేమ పథకాలు అందటం లేదని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులపై అనునిత్యం దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ దోపిడీని ప్రజలకు వివరించాలి : వేగుళ్ళ



## - వైసీపీ పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదు

**మండపేట (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆ ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో 7,8,15,25,26,27 వార్డుల బూత్ ఇన్ ఛార్జ్ లు, కుటుంబ సాధికార సారధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించాలని, ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి మేలు చేయలేదని అన్నారు. తమ పార్టీ అధిష్టానం ప్రజాభివృద్ధి కోసమే విధివిధానాలను రూపొందించినట్లు తెలిపారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం చేశారన్నారు. ప్రజావేదిక భవనం కూల్చివేతతోనే వైసీపీ పాలన ప్రారంభ మైందన్న విషయం ప్రజలకు గుర్తుచేయాలన్నారు. మండపేట నియోజకవర్గంలో గత 5 సంవత్సరాలుగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. కేశవరంలో గ్రావెల్ కొండను సైతం మాయం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై ఎదురుతిరిగిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వైసీపీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లే అవుతుందన్నారు. ఈ విషయాలు అన్నింటినీ ప్రజలు తెలియజేసి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పాటుపడి కూటమికి విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, వి.సాయికుమార్ బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగువాడి సత్తా చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్



## - గుంటూరులో పార్టీ జెండా ఆవిష్కరించిన టీడీపీ నేతలు

**గుంటూరు (చైతన్యరథం):** దగాపడ్డ తెలుగు ప్రజలను ఢిల్లీ నడివీధిలో తలెత్తుకు తిరిగేలా తెలుగుదేశంపార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా చాటిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ అని జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీది... నందమూరి తారక రామారావుదని అని అన్నారు. శుక్రవారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెనాలి శ్రావణ్ కుమమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాదవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, గుంటూరు పశ్చిమ టీసీ నాయకులు నిమ్మల శేషయ్య హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం కేక్ కట్ చేసి టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుజాతి భువిపై ఉన్నంత కాలం అన్న ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉంటారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అరాచకాలు, అక్రమాలు, ప్రతిపక్ష నాయకులపై దాడులే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు.

# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**జగ్గంపేట (చైతన్యరథం) :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిలుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈరోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించవలసిన శుభదినం అని1982లో ఇదే రోజున తెలుగు దేశం పార్టీని ప్రకటించారు. ఎన్టీఆర్ రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని... ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు. అనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో నిమగ్నమై ఉంది తెలుగుదేశం. ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుంది. అని చంద్రబాబు నాయకత్వంలో పార్టీ మరింత శక్తి వంచన లేకుండా ప్రజలకు సేవ చేస్తుందని ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి నిరాడం బరంగా నిర్వహించామని రేపు రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు తోడుగా పోరాట యోధుడు పవన్ కళ్యాణ్ కూడా కూటమిలోకి రావడం మీరందరూ వారిద్దరి ఆధ్వర్యంలో సంక్షేమ ప్రభుత్వానికి బాసటగా నిలబడాలని కోరారు.




**పామర్రులో..**

తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో ఏర్పాటైన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే సామాజిక న్యాయం, సంక్షేమ విప్లవం. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు నినాదంతో నియంతృత్వ పోకడలకు చరమగీతం పాడారు. 42 సంవత్సరాలుగా తెలుగువారి అభ్యున్నతి, వారి సామాజిక న్యాయం అజెండాతో నడిచింది. కూడు గూడు గుడ్డతో ఎన్టీఆర్ సంక్షేమాన్ని అమలు చేస్తే.. సొంత కాళ్లపై నిలబెట్టడమే ధ్యేయంగా చంద్రబాబు సంక్షేమ పథకాలు అందించారు. ఉమ్మడి రాష్ట్రం అభ్యున్నతిలో తెలుగుదేశం పాత్ర చిరస్మరణీయం. విభజిత రాష్ట్రంలోనూ అప్పులు, ఆర్థిక అవస్థలను ఎదురొడ్డి మరీ సామాజిక విప్లవానికి తెరలేపారు. అలాంటి పార్టీలో కొనసాగడం, ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించడం పూర్వజన్మ సుకృతమని వర్ల కుమార రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టౌన్ నాయకులు, ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, తెలుగుయువత,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.



**కందుకూరులో..**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కందుకూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

పార్టీ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నాగేశ్వరరావు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

నాగేశ్వరరావు మాట్లాడుతూ.. స్థాపించిన కొద్ది కాలంలోనే ప్రజలకు చేరువైన పార్టీ తెలుగుదేశం అని, ఈ 42 ఏళ్ల కాలంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని, తెలుగు ప్రజల బాగు కోసం పాటుపడిందని పేర్కొన్నారు. ముందు స్వర్గీయ ఎన్టీఆర్, తర్వాత చంద్రబాబు నాయుడు గారు పార్టీని విజయపథంలో నడిపిస్తూ, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. యువ నాయకులు నారా లోకేష్ కూడా నిత్యం కార్యకర్తల సంక్షేమం గురించే ఆలోచిస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా పనిచేసి కందుకూరు గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.



**నంద్యాలలో..**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరిందని మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారన్నారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయిందని నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారని. దేశంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉన్నదని దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో ఉందన్నారు.



**పిఠాపురంలో..**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని.. పిఠాపురంలోని పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వర్మ నిర్వహించారు. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. వర్మ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధి పత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నారు. కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్యపాన నిషేధం వంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల్లో మన్ననలు పొందారు. బడుగు బలహీన వర్గాలు వారికీ ఆర్థికంగా ఆదుకొని, లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనికి దక్కింది. మొట్ట మొదటి సారి 50 రూ.లు పెన్షన్ ప్రవేశ పెట్టడం, స్త్రీలకు ఆస్తి వాటాలో ఉండాలని చట్టం ప్రవేశ పెట్టడం, దేశంలో ప్రధాన ప్రతిపక్షలను ఒకతాటి పై తీసుకురావడం, వ్యక్తుల గురించి, రాజకీయ పార్టీల గురించి అతను వాడిన భాష రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. దేశంలో అన్ని పార్టీలు వారు స్వర్గీయ ఎన్టీఆర్ వైపు చూసే వారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే పేదలు సంక్షేమమని, పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి, ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతికీ, తెలుగుభాషకూ గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ని అన్నారు. నేడు గౌరవ చంద్రబాబు నాయుడు అయన ఆశయ సాధన దిశగా ముందుకు వెళ్తూ, తూచ తప్పకుండా పాటిస్తూ, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు కూడా పేద వారికీ అండగా ఉండేలా పార్టీ అధికారంలో ఉన్న, లేకున్నా అదే పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని అన్నారు.



**నందిగామలో..**

పట్టణం కాకాని నగర్ నందు జాతీయ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందంతో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసిన ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు, నేతలకు పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబా పూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా. 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ ప్రకటించారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని... ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాలి అంటూ ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారు.



**గుంటూరులో..**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని శ్రీనివాసరావు పేట మెయిన్ రోడ్డు వద్ద టీడీపీ కార్యాలయంలో టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా.. టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి.. తెలుగుదేశంపార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివంగత నేత ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన ఆశయాలే లక్ష్యాలుగా.. ముందుకు తీసుకెళ్తూ.. ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరెంటి వర ప్రసాద్, మానం పద్మ శ్రీ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుంటూరు బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడులకు హాజరైన గళ్ళా మాధవి క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పర్వదినాల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. ఏసుప్రభువుకు శిలువ వేసిన రోజుకు గుర్తుగా... ప్రతి సంవత్సరం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారు. ఈ సందర్భంగా గుంటూరు బాప్టిస్ట్ చర్చిలో గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో.. గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



**ఒంగోలులో..**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి హాజరైయ్యారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మొదటగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పద్మశ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ జెండాను ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. ఈ పత్రికా సమావేశంలో డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడిన నందమూరి తారక రామారావు అని, ఆయన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఏ నాయకుడు బీసీలకి అంతటి ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు.

## గోదావరి - పెన్నా అనుసంధానంతో

# పల్నాడు, ప్రకాశం సుభిక్షం : జీవీ

నరసరావుపేట (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు, కోడెల శివప్రసాద్ చిత్రపటాలకు నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... చంద్రబాబు తలపెట్టిన గోదావరి- పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేసి పల్నాడు, ప్రకాశం జిల్లాలో కరవును నివారించి, పూర్తి సుభిక్షం చేస్తామన్నారు. నకిరికల్లు వద్ద గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా తీసుకుని వచ్చి సాగర్ కుడి కాల్వకు అందించే మహత్తరమైన కార్యక్రమానికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాయి. పల్నాడు, ప్రకాశం జిల్లాల రైతులు రెండు పంటలు పండించుకునేలా చూస్తామని, గోదావరి జలాలతో ఒకపంట, సాగర్ జలాలుతో రెండో పంటను సాగు చేసుకునే భరోసానిస్తామని, అలానే వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి, ఇంటింటికీ



మంచినీరిచ్చే పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటా అని మరోసారి హామీ ఇస్తున్నామన్నారు. అయిదేళ్ల జగన్ పాలన అరాచకాలుతో ప్రజలు విసిగివేసారి పోయారని, అవినీతి, దోపిడీల బాధలు భరించలేక జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, మైనార్టీలపై దాడులు చేశారని, తప్పుడు కేసులు, చిత్ర హింసలతో దమనకాండకు పాల్పడిన దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలన్నదే అందరి ఆలోచన అన్నారు.

## ప్రగతి కోసం మన తెలుగుదేశం..

# ఇది తెలుగు వారి ఆత్మగౌరవం



- పార్టీ జెండాను ఆవిష్కరించిన దేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవం కాపాడడంతోపాటు, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అన్న నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టారని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని,ప్రజలకు సేవ చేయడం అని,దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన ఎన్టీఆర్ నేర్పారని కొనియాడారు.రాజకీయమంటే కేవలం ఒక వర్గం సొంతమని భావించే రోజుల్లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు చాటి చెప్పారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి,నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారన్నారు.కిలో రూ.2కే బియ్యం, మాండలిక వ్యవస్థ,మహిళలకు ఆస్తిలో సమానహక్కు,పటేల్,పట్వారీ వ్యవస్థ రద్దు,స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించిందన్నారు. బడుగు,బలహీన వర్గాలను అధికారంలో భాగస్వామ్యం చేయడమే కాక, యువకులను, మహిళలను, విద్యా వంతులను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ ఎన్‌టీఆర్‌కు దక్కుతుందని అన్నారు.అప్పటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో తెలుగుదేశం పార్టీ నిమగ్నమై ఉందన్నారు. ఇలాంటి పార్టీలో మేము ఉన్నందుకు చాలా గర్వంగా ఉందని, ఆనాటి నుండి ఈనాటి వరకు సంక్షేమ కార్యక్రమాలు బడుగు, బలహీన వర్గాల కోసం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీని కొనియాడారు. తెలుగుదేశం జెండా మోసిన ప్రతి కార్యకర్తకు,పార్టీ కోసం ప్రాణ త్యాగాలు చేసిన కార్యకర్తల,నాయకుల కుటుంబాలకు పాదాభివందనాలు తెలియజేశారు.



రాజమహేంద్రవరంలో.. నగరంలోని పలు చోట్ల జరిగిన క్లస్టర్ ఆధ్వర్యంలో వార్డ్ పర్యవేక్షణలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం గురించి, అధికారంలోకి ఉండగా ప్రజల కోసం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన పార్టీ.. తెలుగుదేశం



- పార్టీకి కార్యకర్తలే బలం, సైనికులు
- 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని దేశమంతా చాటి చెప్పిన పార్టీ తెలుగుదేశం అని.. మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలసి టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టకపోయి ఉంటే.. ఈ రోజు బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రధాన్యం ఉండేది కాదన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలకు ఎన్టీఆర్ కారణమయ్యారన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీ అంతే బలంగా ముందుకు నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. టీడీపీకి మొదటి నుంచి కార్యకర్తలే సైనికులని.. వారే ఈ పార్టీకి బలం అని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి.. అధికారంలోకి వస్తుందన్నారు.

**ఆవిర్భావ దినోత్సవ రోజున పార్టీలోకి చేరికలు**

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ రోజున కూడా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు కొనసాగాయి. రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాప్తాడులో రోజు రోజుకీ టీడీపీ బలం పెరుగుతోందన్నారు. ఎమ్మెల్యే సోదరులు ఆ పార్టీ నాయకుల్ని కాపాడకోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికల లోపు ఆపార్టీ ఖాళీ అవుతుందన్నారు. పార్టీలోకి చేరిన వారిలో బి.కమ్మన్న, వై.నరసింహులు, జి.లింగమయ్య, కే.ముత్యాలమ్మ, బి.రాములమ్మ, బి.ఉమా తదితరులు ఉన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీరామ్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు ముస్లింలు నిర్వహించారు. ఈ సందర్భంలో జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ముందుగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని తమ చేతుల మీదుగా ముస్లింలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర హితం కోసమే పొత్తులు

- ఎన్డీయే కూటమి అభ్యర్థిని గెలిపించండి
- అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, జగన్ పాలనలో సర్వనాశమైన రాష్ట్రాన్ని తిరిగి పున: నిర్మించాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఎన్డీయేతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని కూటమి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలం వానపల్లిపాలెంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, దేశం శెట్టి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర తెలుగు యువత నాయకులు చెరుకూరి సాయిరాం, చిక్కాల గణేష్, గంధం పల్లం రాజు, నల్లా రాజసత్య నారాయణ, దోనిపాటి రెడ్డి బొంతు మోహన్ రావు, నల్లా నాగబాబు దున్నాల, ఆదిబాబు ఆకుల తదితరులు పాల్గొన్నారు.

## తాడంగిపల్లిలో ఎన్నికల ప్రచారం

- పాల్గొన్న బి.కె పార్థసారథి, సవితమ్మ

పెనుకొండ (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం తాడంగిపల్లి పంచాయతీ మోపర్ల పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం భాగంగా బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారెంటీ, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.కె పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పాల్గొని వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మండల తెలుగుదేశం ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

